

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ
తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం
సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 140 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శుక్రవారం 26 సెప్టెంబర్ 2025 | వెల : 4/-

## భారీ వర్షాలున్నాయి..
# అప్రమత్తంగా ఉండండి

- మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశముంది
- అన్ని జిల్లాల కలెక్టర్లు హై అలెర్ట్‌గా ఉండి పరిస్థితిని సమీక్షించాలి
- అవసరమైతే లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందుగానే ఖాళీ చేయించి, పునరావాస కేంద్రాలకు తరలించాలి
- రోడ్లపై వరద నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందస్తుగానే ట్రాఫిక్‌ను క్లియర్ చేయాలి



హైదరాబాద్

తెలంగాణలో రానున్న రెండ్రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేశారు. వర్షాలపై నిరంతరం మానిటర్ చేయాలని సూచించారు. మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశముందని, నిరంతరం జాగ్రత్తగా ఉండాలని అధికారులను రేవంత్ ఆదేశించారు. అన్ని జిల్లాల కలెక్టర్లు హై అలెర్ట్‌గా ఉండి పరిస్థితిని సమీక్షించాలని కోరారు. అవసరమైతే లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందుగానే ఖాళీ చేయించి, పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. అన్ని కాజ్‌వేలను పరిశీలించాలని, రోడ్లపై వరద నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందస్తుగానే ట్రాఫిక్‌ను క్లియర్ చేయాలన్నారు. విద్యుత్ శాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అంతరాయం లేకుండా కరెంట్ సరఫరా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. వేలాడే వైర్లను తొలగించటంతో పాటు, ఎలాంటి ప్రాణాపాయం జరగకుండా చూడాలన్నారు. దసరా సెలవులు - మిగతా3లో



## మెట్రో నష్టాలు.. తెలంగాణ ప్రభుత్వమే తేల్చుకోవాలి

- శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్రం ముందుకొచ్చింది
- దీనిపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటాం
- ఆర్ఆర్ఆర్, మెట్రో విషయంలో ప్రోయాక్టివ్‌గా వ్యవహరించాం
- హైదరాబాద్ మెట్రో ఇప్పటికే నష్టాల్లో నడుస్తోంది
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

ఢిల్లీ

హైదరాబాద్-శ్రీశైలం మార్గంలో 4 లేన్ల ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం చేపట్టనున్నట్లు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. పర్యావరణానికి, వన్యప్రాణులకు ఎలాంటి నష్టం లేకుండా హైవేల నిర్మాణం చేపడతామన్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో - మిగతా3లో



### ఆ మూడు రాష్ట్రాలపై
## బీజేపీ నజర్..

- నూతన నియామకాలతో ఎన్నికల వ్యూహం
- భాజపా ఇన్‌ఛార్జిల నియామకం
- పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాలకు వచ్చే ఏడాది మార్చి- ఏప్రిల్‌లో ఎన్నికలు జరిగే అవకాశాలు



## వందే భారత్ రైళ్లు వచ్చేస్తున్నాయ్..!

- అక్టోబర్ 15న దూసుకెళ్లనున్న లగ్జరీ రైలు..!
- దేశవ్యాప్తంగా వివిధ మార్గాల్లో ఈ రైళ్లు దూసుకెళ్తున్నాయి.
- ఈ రైలు ట్రయల్ రన్‌ను సైతం వివిధ మార్గాల్లో విజయవంతంగా నిర్వహించింది
- స్లీపర్ రైళ్ల కార్యకలాపాలు అక్టోబర్ 15 తర్వాత ప్రారంభమవుతాయి



## దోపిడీని అరికట్టామనే కాంగ్రెస్‌కు కోపం

- పౌరులను దోపిడీ చేయడంలో కాంగ్రెస్ బిజీగా ఉండేది
- వారు దేశ ప్రజలను దోచుకున్నారు
- నాటి రోజుల్లో పన్నులు, ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగింది
- మా ప్రభుత్వం వచ్చి, కాంగ్రెస్ దోపిడీని అడ్డుకుంది
- దేశాన్ని పన్నులు, టోల్ సంకెళ్ల నుండి విముక్తి చేశాం
- ఇప్పుడు, నవరాత్రి తొలి రోజున జీఎస్టీ సంస్కరణలు అమలయ్యాయి

# బై ఎలక్షన్స్ లేనట్టే



- భారాస ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరడం అనేది జరగనేలేదు
- కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్టు పరిగణించడానికి లేదని సాక్షాత్తూ ముఖ్యమంత్రి చెబుతున్నారు.
- అయినా సరే.. స్పీకరు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సి ఉన్నదని రేవంత్ అంటున్నారు

హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక క్లారిటీ ఇచ్చేశారు. భారాస ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరడం అనేది జరగనేలేదని.. కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్టు పరిగణించడానికి లేదని సాక్షాత్తూ ముఖ్యమంత్రి చెబుతున్నారు. అయినా సరే.. స్పీకరు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సి ఉన్నదని రేవంత్ అంటున్నారు. ఒకసారి రేవంత్ రెడ్డి.. 'కండువాలు కప్పడం పార్టీ మారినట్టు కాదు' అనే మాటలద్వారా సంకేతాలు స్పష్టంగా ఇచ్చిన తర్వాత.. ఆయన పార్టీకే చెందిన స్పీకరు భిన్నమైన నిర్ణయం తీసుకుంటారని అనుకోవడం భ్రమ.భారత రాష్ట్ర సమితి నాయకులు చెబుతున్నది ఒక్కటే. 'వారు పార్టీ మారారు' అనే సంగతి అందరికీ తెలుసు.. కండువాలు కప్పడం కూడా పార్టీ మారడం కాదు- అంటే జనం నవ్వుతున్నారు- అని వాళ్లు వాదిస్తున్నారు. వాళ్లు పార్టీ మారడం నిజమే కావచ్చు, తాము పార్టీ మారలేదని రేవంత్ రెడ్డి కప్పినవి కాంగ్రెస్ కండువాలు కాదు జాతీయ జెండా రంగులున్న - మిగతా3లో



## హైడ్రోజన్ భవిష్యత్ ఇంధనం

- కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరీ
- 2030 నాటికి భారత్ ఏటా 5 మిలియన్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది
- దీనికి బలమైన పాలసీతో పాటు రూ.19,700 కోట్ల విలువైన ఉత్పత్తి-సంబంధిత ప్రోత్సాహక పథకం మద్దతు ఇస్తుంది
- 2020 నాటికి 10శాతం బయోఫ్యూయల్ బ్లెండింగ్ లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం
- తాము ఐదునెలల ముందుగానే లక్ష్యాన్ని సాధించాం

## కేటీఆర్ అరెస్ట్ తప్పదు.. కవిత పంచాయతీ వేరే అంశం

- 'తెలంగాణలో ఏడాది కాలంలో ఎంతో పని చేశాం
- గాంధీ భవన్‌లో మంత్రుల ముఖాముఖి కార్యక్రమం బాగా జరుగుతోంది
- సంక్షేమం, అభివృద్ధి చేస్తున్నాం
- జూబ్లీహిల్స్‌లో సామాజికవర్గం కాకుండా గెలుపు లక్ష్యం
- సర్వేల్లో ఎవరు ముందుంటే వారికే టికెట్ దక్కుతుంది
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



ఢిల్లీ

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీదే విజయమని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చెప్పుకొచ్చారు. సర్వేలో ఎవరు ముందుంటే వారికే సీటు అని క్లారిటీ ఇచ్చారు. కల్వకుంట్ల కవితది ఆస్తుల పంచాయతీ.. ఆమెకు ప్రజల్లో ఏం ఇమేజ్ ఉందని ప్రశ్నించారు. ఫార్ములా ఈ రేసు కేసులో కేటీఆర్ అరెస్ట్ తప్పదు అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఢిల్లీలో మీడియా చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. 'తెలంగాణలో ఏడాది కాలంలో ఎంతో పని చేశాం. గాంధీ భవన్‌లో మంత్రుల ముఖాముఖి కార్యక్రమం బాగా జరుగుతోంది. సంక్షేమం, అభివృద్ధి చేస్తున్నాం. జూబ్లీహిల్స్‌లో సామాజికవర్గం కాకుండా గెలుపు లక్ష్యం. నియోజకవర్గంలో సర్వేలు జరుగుతున్నాయి. సర్వేల్లో ఎవరు ముందుంటే వారికే టికెట్ దక్కుతుంది. అక్టోబర్ నాలుగో తేదీన 22 మంది - మిగతా3లో

# దోపిడీని అరికట్టామనే కాంగ్రెస్‌కు కోపం

**బన్స్వారా:** '11 ఏళ్ల క్రితం కాంగ్రెస్ పాలనలో పరిస్థితులు ఎలా ఉండేవో మీకు తెలుసు. పౌరులను దోపిడీ చేయడంలో కాంగ్రెస్ బిజీగా ఉండేది. వారు దేశ ప్రజలను దోచుకున్నారు. నాటి రోజుల్లో పన్నులు, ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగింది. మా ప్రభుత్వం వచ్చి, కాంగ్రెస్ దోపిడీని అడ్డుకుంది. వారి కోపానికి కారణం కూడా ఇదే. 2017లో మేము జీఎస్‌టీని తీసుకువచ్చాం. దేశాన్ని పన్నులు, టోల్ సంకెళ్ల నుండి విముక్తి చేశాం. ఇప్పుడు, నవరాత్రి తొలి రోజున జీఎస్‌టీ సంస్కరణలు అమలయ్యాయి. దేశం 'జీఎస్‌టీ బచత్ ఉత్సవ్' జరుపుకుంటోంది' అని ప్రధాని మోదీ రాజస్థాన్‌లోని బన్స్వారాలో జరిగిన బహిరంగ ర్యాలీలో పేర్కొన్నారు. గురువారం రాజస్థాన్‌లో పర్యటించిన ప్రధానిమోదీ రూ.1,22,100 విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. బన్స్వారాలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'విద్యుత్ ప్రాముఖ్యతను కాంగ్రెస్ ఎప్పుడూ పట్టించుకోలేదు. 2014లో నాకు సేవ చేసే అవకాశం వచ్చినప్పుడు, దేశంలో 2.5 కోట్ల ఇళ్లకు విద్యుత్



కనెక్షన్ లేదు. స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు గడిచినా, 18 వేల గ్రామాలలో ఇప్పటికీ విద్యుత్ కనెక్షన్లు లేవు. ప్రధాన నగరాలు గంటల తరబడి విద్యుత్ కోతలను ఎదుర్కొన్నాయి. గ్రామాల్లో 4-5 గంటల విద్యుత్ సరఫరాతో రోజు గడిచేది. 2014లో మా ప్రభుత్వం ఈ పరిస్థితిని మార్చాలని నిర్ణయించుకుంది. భారతదేశంలోని ప్రతి గ్రామానికి విద్యుత్ అందించాం. మేము 2.5 కోట్ల ఇళ్లకు ఉచిత విద్యుత్ కనెక్షన్లు ఇచ్చాం. నవరాత్రులలోని 4వ రోజున మాతా త్రిపుర సుందరి భూమి అయిన బన్స్వరానికి వచ్చే అవకాశం లభించింది. అమ్మవారికి హృదయపూర్వకంగా నమస్కరిస్తున్నాను' అని అన్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం గ్రేటర్ నోయిడాలో ఉత్తరప్రదేశ్ అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన-2025ను ప్రారంభించారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నాయకత్వంలో జరిగే ఈ మెగా ఈవెంట్ సెప్టెంబర్ 25 నుండి 29 వరకు జరగనుంది. దీనిలో ఉత్తరప్రదేశ్ పారిశ్రామిక, వ్యవసాయ, సాంస్కృతిక, ఆవిష్కరణలు ప్రదర్శితం కానున్నాయి. అనంతరం ప్రధాని మోదీ రాజస్థాన్‌ను సందర్శించి, బన్స్వారాలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. పీఎం కుసుమ్ లబ్ధిదారులతో కూడా ఆయన సంభాషించారు. రూ.42,000 కోట్ల విలువైన అణుశక్తి విద్యుత్ ప్రాజెక్టుకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేశారు. ఇది దేశంలోని భారీ అణు విద్యుత్ కేంద్రాలలో ఒకటిగా నలిచిపోనుంది.

# వందే భారత్ రైళ్లు వచ్చేస్తున్నాయ్!

భారతీయ రైల్వేశాఖ ప్రతిష్టాత్మకంగా వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రవేశపెట్టింది. దేశవ్యాప్తంగా వివిధ మార్గాల్లో ఈ రైళు దూసుకెళ్తున్నాయి. ప్రయాణికుల నుంచి సెమీ హైస్పీడ్ రైళ్లకు ఆదరణ లభిస్తున్నది. ఈ నేపథ్యంలో భారతీయ రైల్వేశాఖ సరికొత్తగా అంతర్జాతీయ సదుపాయాలతో వందే భారత్ స్లీపర్ వెర్షన్ రైళ్లను ప్రవేశపెట్టబోతున్నది. ఈ రైలు ట్రయల్ రన్‌ను సైతం వివిధ మార్గాల్లో విజయవంతంగా నిర్వహించింది. తాజాగా వందే భారత్ స్లీపర్ వెర్షన్‌పై కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కీలక అప్‌డేట్ అందించారు. స్లీపర్ రైళ్ల కార్యకలాపాలు అక్టోబర్ 15 తర్వాత ప్రారంభమవుతాయని తెలిపారు. రెండు రేక్ డిలివరీల కోసం భారత రైల్వేలు నిరీక్షిస్తున్నాయని.. ఈ క్రమంలో ప్రారంభోత్సవంలో కాస్త ఆలస్యం జరుగుతోందన్నారు. ఒకేసారి రెండు స్లీపర్ రైళ్లను ప్రారంభించాలని భావిస్తున్నామన్నారు. అవి రోజువారీ సేవల కోసం ఉద్దేశించినవని.. రెండు రేక్‌లు సిద్ధంగా ఉండాలన్నారు. రెండో రైలు అక్టోబర్ 15 నాటికి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అత్యాధునిక సదుపాయాలు, మెరుగైన భద్రత, ప్రయాణికులకు అనుకూలమైన సౌకర్యాలతో వందే భారత్ స్లీపర్ వెర్షన్‌ను రైల్వేశాఖ తీసుకువస్తున్నది. తొలి రైలు ఢిల్లీ-పాట్నా మధ్య రాకపోకలు సాగించనున్నది. ప్రస్తుతం రెండు ప్రాంతాల మధ్య ప్రయాణానికి 12నుంచి17 గంటల పడుతుందని.. స్లీపర్ వెర్షన్ అందుబాటులోకి వస్తే 11 గంటలకు తగ్గుతుందని భావిస్తున్నారు. ప్రోటోటైప్ వందే భారత్ స్లీపర్ రైలు 800 నుంచి 1200 కిలోమీటర్ల సుదూర ప్రాంతాలకు రాత్రిపూట ప్రయాణాల కోసం రైల్వేశాఖ తీర్చిదిద్దింది. ఇందులో 16 నుంచి 20 కోచ్‌లు ఉండనున్నాయి. ఫస్ట్ ఏసీ, సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీతో పాటు రెండు జనరల్ ఫస్ట్ ఏసీ, సెకండ్, థర్డ్ కాకుండా, రెండు సీటింగ్ కం లగేజీ కోచ్‌లు సైతం ఉంటాయి. రైలులో దాదాపు 820 నుంచి



1200 మంది వరకు ప్రయాణం చేయొచ్చు. గంటకు 160 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్తుంది. భద్రతతో పాటు, స్లీపర్ వెర్షన్‌లో యూఎస్‌బీ ఛార్జింగ్‌తో కూడిన ఇంటిగ్రేటెడ్ రీడింగ్ లైట్లు, పబ్లిక్ అనౌన్స్‌మెంట్, విజువల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్, మాడ్యులర్ ప్యాంట్రీలు, దివ్యాంగ ప్రయాణికుల కోసం ప్రత్యేక బెర్త్‌లు, టాయిలెట్స్ తదితర ప్రపంచస్థాయి సౌకర్యాలు ఉండనున్నాయి. మొదటి ఏసీ కోచ్‌లో వేడినీటితో కూడిన షవర్లు సైతం ఉంటాయి. సుదీర్ఘ ప్రయాణాల్లో ప్రయాణీకుల సౌకర్యాన్ని మెరుగుపరుచనున్నాయి. మధ్యతరగతి కోసం ఉద్దేశించిన రైలని.. ఛార్జీలు రాజధాని ఎక్స్‌ప్రెస్‌తో సమానంగా ఉంటాయని గతంలో కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. వందే భారత్ స్లీపర్ రైళ్లు సౌకర్యవంతమైన, సరసమైన ప్రయాణ అనుభవాన్ని అందించడమే రైల్వేశాఖ లక్ష్యంగా పెట్టుకుందని ఆయన వివరించారు. అయితే, వందే భారత్ స్లీపర్ రైలును దేశవ్యాప్తంగా వివిధ నగరాల మధ్య నడిపేందుకు రైల్వేలు ప్రయత్నాలు చేస్తున్నాయి. న్యూఢిల్లీ-సికింద్రాబాద్, న్యూఢిల్లీ-హౌరా, ఢిల్లీ-పుణే, ముంబయి-ఢిల్లీ నగరాలను కలుపుతూ రైలు నడుపనున్నట్లు వార్తలు వచ్చాయి. తాజాగా పట్నా-ఢిల్లీ మధ్య స్లీపర్ రైలును ప్రారంభించేందుకు కేంద్రం ఏర్పాట్లు చేసింది.

# తేజస్ మార్క్-2కు అమెరికా ఇంజిన్లు లేనట్లేనా?

**ఇంటర్నెట్‌డెస్క్:** భారత్ దేశీయంగా అభివృద్ధి చేసిన ఫైటర్ జెట్ తేజస్ మార్క్-2కు అమెరికా తయారీ జీఈ ఎఫ్-414 ఇంజిన్లను అమర్చకపోవచ్చన్న ప్రచారం జోరందుకొంది. అగ్రరాజ్యం నుంచి సరఫరాలు మందగించిన నేపథ్యంలో ఫ్రాన్స్‌కు చెందిన శాఫ్రాన్ ఎస్ఏతో కలిసి భారత్‌లో ఇంజిన్‌ను అభివృద్ధి చేయడంపై చర్చలు జోరందుకొన్నట్లు బ్లూమ్‌బెర్గ్ కథనంలో పేర్కొంది. అయితే భారత్ ఆ కంపెనీ నుంచి ఇంజిన్లను నేరుగా కొనుగోలు చేస్తుందా..? లేదా సంయుక్తంగా అభివృద్ధి చేస్తుందా అనే దానిపై స్పష్టత రాలేదని భారత్‌కు చెందిన అధికారులు వెల్లడించినట్లు సదరు పత్రిక పేర్కొంది. భారత్‌కు చెందిన తేలికపాటి యుద్ధవిమానం తేజస్‌కు ఆధునిక వెర్షన్ మార్క్-2. వాస్తవానికి ఫైటర్ జెట్‌కు ఇంజిన్ కోసం బైడెన్ అమెరికా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఇరు దేశాల మధ్య ఒప్పందం జరిగింది. దీని ప్రకారం జీఈ-414 రకం ఇంజిన్లను భారత్‌లోనే సంయుక్తంగా తయారు చేసేలా సంతకాలు జరిగాయి. కానీ, ఇటీవల ఇరు దేశాల మధ్య అభిప్రాయ భేదాలు తీవ్రం అయ్యాయి. దీంతో ఇంజిన్ల తయారీపై చర్చలు మందగించాయి. వాయుసేనలో రిటైర్మెంట్‌కు దగ్గరపడిన జాగ్వర్, మిరాజ్-2000 ఫైటర్‌జెట్లను 200 తేజస్‌లతో భర్తీ చేయాలన్నది ప్రణాళిక. పాక్‌తో సైనిక ఘర్షణ తర్వాత వేగంగా తన రక్షణ సామర్థ్యాలను పెంచుకోవడంపై భారత్ కసరత్తు చేస్తోంది. బ్లూమ్‌బెర్గ్ కథనంపై భారత రక్షణ శాఖ



స్పందించలేదు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందంటూ భారత్‌పై ట్రంప్ సర్కారు 25శాతం అదనపు టారిఫ్‌లను విధించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత చాబహార్ పోర్టుకు ఇచ్చిన మినహాయింపులను తొలగించింది. హెచ్-1బీ వీసాల ఫీజును పెంచింది. తాజాగా విమాన ఇంజిన్ల డీల్‌పై నీలి నీడలు కమ్ముకొన్నాయి.

## నికోలస్ సర్కోజీకి అయిదేళ్ల జైలుశిక్ష

**పారిస్:** ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు నికోలస్ సర్కోజీకి అయిదేళ్ల శిక్ష పడింది. పారిస్ కోర్టు ఈ శిక్షను ఖరారు చేసింది. ఆయనకు లక్ష యూరోల జరిమానా కూడా విధించారు. అక్రమ రీతిలో లిబియా నుంచి నిధులు తీసుకున్నట్లు సర్కోజీపై ఆరోపణలు ఉన్నాయి. నేరపూరిత కుట్రకు పాల్పడినట్లు పారిస్ కోర్టు తన తీర్పులో వెల్లడించింది. లిబియా నేత మొహమ్మద్ గడ్డాఫీ నుంచి



అక్రమంగా నిధులను సేకరించి 2007 దేశాధ్యక్ష ఎన్నికల్లో సర్కోజీ పోటీ చేసి గెలిచినట్లు ఆరోపణలు ఉన్నాయి. %2007 నుంచి 2012 వరకు ఫ్రాన్స్ అధ్యక్షుడిగా సర్కోజీ చేశారు. అయితే అనేక కేసుల్లో సర్కోజీని నిర్దోషిగా తేల్చింది కోర్టు. 2005 నుంచి 2007 మధ్య అవినీతికి పాల్పడిన కేసులో సర్కోజీపై నేరపూరిత కుట్ర అభియోగాలను మోపారు. సర్కోజీ వయసు 70 ఏళ్లు. పారిస్ కోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ఆయన అప్పీల్ చేసే అవకాశం ఉన్నది. తన వయసు దృష్ట్యా షరతులతో విడుదల చేసే అంశాన్ని ప్రస్తావించనున్నారు. ఫ్రాన్స్‌లో దేశాధ్యక్షుడికి శిక్ష పడడం ఇదే మొదటిసారి.

## ఆన్‌లైన్ స్టోర్ నుంచి ఫోన్ ఛార్జర్లు: పహల్గాం ఉగ్రవాదుల కొనుగోళ్లు

**ఇంటర్నెట్‌డెస్క్:** పహల్గాం దాడికి పాల్పడిన ఉగ్రవాదులు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లను వాడుకొని తమకు అవసరమైన పరికరాలు కొనుగోలు చేసినట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. తాజాగా ఉగ్రమూకకు సాయం చేసిన ఒక ఓవర్ గ్రౌండ్ వర్కర్ (ఓజీడబ్ల్యూ)ను దర్యాప్తు బృందాలు అదుపులోకి తీసుకొన్నాయి. అతడి నుంచి కీలక సమాచారం బయటకు వచ్చింది. "ఆపరేషన్ మహాదేవ్ సమయంలో మూడు మొబైల్ ఛార్జర్లను ఎన్‌కౌంటర్ జరిగిన స్థలం నుంచి స్వాధీనం చేసుకొన్నాం. ఆ తర్వాత దర్యాప్తులో జరిగిన టెక్నికల్ వెరిఫికేషన్‌లో వీటిల్లో ఒక ఛార్జర్ ఓ ఫోన్‌తో పాటు వచ్చినట్లు గుర్తించాము" అని పోలీసు అధికారి ఒకరు వెల్లడించారు. దీనిని ఓ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌పై కొనుగోలు చేసినట్లు గుర్తించామన్నారు. దీనిని స్థానికంగా ఉండే ఇక్బాల్ కంప్యూటర్స్‌కు చెందిన ముసాయిబ్ అహ్మద్ చోపాన్ అనే వ్యక్తి కొనుగోలు చేసినట్లు గుర్తించారు. ఆ తర్వాత తాను దానిని ఎండీ యూసఫ్ కటారికి విక్రయించినట్లు ముసాయిబ్ అహ్మద్ అంగీకరించాడు. ఇక యూసఫ్‌ను దర్యాప్తు అధికారులు ఇంటరాగేషన్ చేయగా.. తానే డాచిగావ్ అడవుల్లో దాగిన ఉగ్రవాదులకు వాటిని అందజేసినట్లు అంగీకరించాడు. ఈ దాడి కేసులో ఉగ్రవాదులకు అవసరమైన వస్తువులు అందజేసినందుకు జమ్మూకశ్మీర్‌లోని కుల్గాం జిల్లాకు చెందిన మహ్మద్ యూసఫ్ కటారి(26) అరెస్టు చేశారు.

## ఆ మూడు రాష్ట్రాలపై బీజేపీ నజర్




**ఇంటర్నెట్ డెస్క్:** త్వరలో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో బిహార్‌తోపాటు వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్న పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాలకు పార్టీ తరఫున భాజపా కీలక నియామకాలు చేపట్టింది. బిహార్ ఎన్నికల ఇన్‌ఛార్జిగా కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను నియమించింది. కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్, ఉత్తర్‌ప్రదేశ్ డిప్యూటీ సీఎం కేశవ్ ప్రసాద్ మౌర్యలకు సహాయ ఇన్‌ఛార్జిలుగా బాధ్యతలు అప్పగించింది. సీఆర్ పాటిల్ ప్రస్తుతం భాజపా గుజరాత్ అధ్యక్షుడిగానూ ఉన్నారు. పశ్చిమ బెంగాల్‌కు కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్‌ను ఇన్‌ఛార్జిగా, త్రిపుర మాజీ సీఎం బిప్లబ్ కుమార్ దేబ్‌ను సహాయ ఇన్‌ఛార్జిగా నియమించింది. పార్టీ జాతీయ ఉపాధ్యక్షుల్లో ఒకరైన బైజయంత్ పాండా తమిళనాడు ఇన్‌ఛార్జిగా బాధ్యతలు నిర్వహించనున్నారు. మురళీధర్ మొహోల్‌ను సహాయ ఇన్‌ఛార్జిగా నియమించారు. తమిళనాడులో అన్నాడీఎంకేతో భాజపా జట్టుకట్టిన విషయం తెలిసిందే. పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాలకు వచ్చే ఏడాది మార్చి- ఏప్రిల్‌లో ఎన్నికలు జరిగే అవకాశాలున్నాయి.


బిహార్‌లో మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించే అవకాశాలు ఉన్నట్లు ఇప్పటికే జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. నవంబర్ 22వ తేదీతో రాష్ట్ర అసెంబ్లీ గడువు ముగియనుంది. ఈ నేపథ్యంలో.. నవంబర్ 5 నుంచి 15వ తేదీ వరకు మూడు విడతల్లో పోలింగ్ జరగొచ్చని అంచనా వేస్తున్నారు. దీనిపై అధికారిక ప్రకటన ఇంకా రావాల్సి ఉంది. 2020లోనూ మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించారు.

## తల్లిదండ్రులను పట్టించుకోకపోతే.. పిల్లల్ని వెళ్లగొట్టొచ్చు



**ఇంటర్నెట్‌డెస్క్:** వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను పట్టించుకోని పిల్లలకు వారి ఆస్తులను అనుభవించే హక్కు లేదని సుప్రీంకోర్టు మరోసారి స్పష్టం చేసింది. అలా ప్రవర్తించే సంతానాన్ని బయటకు వెళ్లగొట్టొచ్చని తేల్చిచెప్పింది. బిడ్డల నిరాదరణకు గురయ్యే తల్లిదండ్రులకు 2007లో ప్రభుత్వం తీసుకొచ్చిన 'తల్లిదండ్రుల, వృద్ధుల సంరక్షణ, పోషణ చట్టం' అండగా నిలుస్తుందని వ్యాఖ్యానించింది. కుమారుడు తమ సంరక్షణ బాధ్యతలు చూసుకోవడం లేదంటూ మహారాష్ట్రకు చెందిన 80 ఏళ్ల వృద్ధ జంట సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. ఈ తీర్పు వెలువడింది. 2023లో ఈ వృద్ధ జంట కుమారుడి నుంచి పోషణ ఖర్చులు, అలాగే తమ ఆస్తులు తమకు చెందేలా చూడాలని కోరుతూ ట్రైబ్యునల్‌ను ఆశ్రయించారు. వారి అభ్యర్థనను పరిశీలించిన ట్రైబ్యునల్.. నెలకు రూ.3000 ఇవ్వాలని, అలాగే ముంబయిలోని వారి ఇంటిని ఖాళీ చేయాలని తీర్పునిచ్చింది. అయితే ముంబయి హైకోర్టు ఆ తీర్పును తోసిపుచ్చింది. 2007 చట్టం ప్రకారం ఆ కుమారుడు కూడా సీనియర్ సిటిజన్ కావడంతో అతడిని ఇంటి నుంచి వెళ్లగొట్టేలా ఆదేశాలు ఇచ్చే న్యాయపరిధి దానికి లేదని పేర్కొంది. అయితే హైకోర్టు పరిగణనలోకి తీసుకున్న కారణం తప్పని సుప్రీం అభిప్రాయం వ్యక్తంచేసింది. ట్రైబ్యునల్ తీర్పును సమర్థించింది. నవంబర్ 30లోగా ఆ కుమారుడు ఇంటిని ఖాళీ చేయాలని గడువు ఇచ్చింది. గతంలోనూ కోర్టు ఈ తరహా తీర్పునిచ్చింది. జన్మనిచ్చిన తల్లిదండ్రుల సంరక్షణ, పోషణ బాధ్యత వారి కుమారులు, కుమార్తెలదేనని స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఆ బాధ్యతను విస్మరించిన వారికి కన్నవారి ఆస్తిని పొందే హక్కులేదని తేల్చి చెప్పింది. వృద్ధాప్యంలో అమ్మానాన్నల బాగోగులన్నీ చూసుకుంటానని హామీనిచ్చి, వారి నుంచి ఆస్తి పొందిన కుమారుడు మాట తప్పడంతో మధ్యప్రదేశ్‌కు చెందిన తల్లిదండ్రులు సుప్రీంను ఆశ్రయించారు. ఆ కుమారుడికి ఇచ్చిన గిఫ్ట్ డీడ్‌ను రద్దుచేసి ఆ ఆస్తిపై వృద్ధుల హక్కును పునరుద్ధరించింది. తల్లిదండ్రుల సంరక్షణ, పోషణ చట్టం ప్రకారం.. ఏర్పాటైన ట్రైబ్యునళ్లు... కన్నవారిని పట్టించుకోని బిడ్డల విషయంలో సత్వర విచారణ జరుపుతాయని తెలిపింది. ఇలాంటి వివాదాల్లో తల్లిదండ్రులు తమ పిల్లలకు బదిలీ చేసిన ఆస్తిపై యాజమాన్య హక్కులు తిరిగి బాధితులకే దక్కేలా ఆదేశించే అధికారం ఆ ట్రైబ్యునళ్లకు ఉంటుందని ధర్మాసనం స్పష్టంచేసింది.

## హైడ్రోజన్ భవిష్యత్ ఇంధనం



హైడ్రోజన్ భవిష్యత్ ఇంధనమని కేంద్ర పెట్రోలియంశాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ ఇంధనం ప్రాముఖ్యతను మరోసారి నొక్కి చెప్పారు. ఇంధన భద్రత, ఆర్థిక పోటీతత్వం, పర్యావరణ బాధ్యతకు కీలకమైన స్తంభంగా పేర్కొన్నారు. 2030 నాటికి భారత్ ఏటా 5 మిలియన్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుందని కేంద్రమంత్రి చెప్పారు. దీనికి బలమైన పాలసీతో పాటు రూ.19,700 కోట్ల విలువైన ఉత్పత్తి-సంబంధిత ప్రోత్సాహక పథకం మద్దతు ఇస్తుందని తెలిపారు. బయోఫ్యూయల్ బ్లెండింగ్‌ను స్వీకరించడం ద్వారా సాధించిన విసయాలపై ఆయన స్పందించారు. 2020 నాటికి 10శాతం బయోఫ్యూయల్ బ్లెండింగ్ లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని.. తాము ఐదునెలల ముందుగానే లక్ష్యాన్ని సాధించామన్నారు. అప్పుడు 20శాతం బయోఫ్యూయల్ బ్లెండింగ్‌ని లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాయన్న ఆయన.. తొలి లక్ష్యాన్ని ఐదునెలల ముందుగానే సాధిస్తే.. రెండో లక్ష్యాన్ని ఆరేళ్ల ముందుగానే సాధించామన్నారు. పానిపట్‌లోని ఇండియన్ ఆయిల్ గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్, విశాఖపట్నంలో టోక్యో ఎనర్జీ బిడ్‌లను ఉటంకిస్తూ.. భారత్‌లో హైడ్రోజన్ ఉత్పత్తి ఖర్చులు ఎలా క్రమంగా తగ్గుతున్నాయో మంత్రి వివరించారు. ఇది పెరుగుతున్న పెట్టుబడిదారుల విశ్వాసమని.. సాంకేతిక పరిపక్వతకు సంకేతంగా పేర్కొన్నారు. ఇండియన్ సోలార్ ఎనర్జీ కార్పొరేషన్.. గ్రీన్ అమ్మోనియా టెండర్లను సైతం హెలెట్ చేశారు. సహజ వాయువు కంటే లాజిస్టికల్ ప్రయోజనాలను బట్టి గ్రీన్ అమ్మోనియాను ముఖ్యమైన ఎగుమతి అవకాశంగా మంత్రి అభివర్ణించారు. కేంద్ర మంత్రివర్గం జనవరి 4, 2023న రూ.19,744 కోట్ల వ్యయంతో నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్‌ను ఆమోదించింది. 2030 నాటికి ఏటా ఐదు ఎంఎంటీ గ్రీన్ హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయడంతో పాటు గ్రీన్ హైడ్రోజన్ ఎగుమతిలో భారత్‌ను ప్రపంచం కేంద్రంగా మార్చాలన్నది ఈ మిషన్ లక్ష్యం.

# కవితకు స్థానిక సంస్థలకు లింక్

**నిజామాబాద్ :** ఎమ్మెల్యేగాని, ఎంపీగాని, ఎమ్మెల్సీగాని రాజీనామా చేస్తే వేరే కారణాలు ఏమీ లేకపోతే వెంటనే స్పీకర్?, చైర్మన్ ?ఆమోదిస్తారు. ఆరు నెలల్లోగా ఎన్నిక నిర్వహిస్తారు. కాని కేసీఆర్? కూతురు కవితది స్పెషల్? కేసు. ఆమె ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి చాలా కాలమైనా దాన్ని ఇప్పటికీ శాసన మండలి చైర్మన్? గుత్తా సుఖేందర్?రెడ్డి ఆమోదించలేదు. నిన్న మీడియాకు కూడా తన రాజీనామా ఇంకా ఆమోదించలేదని చెప్పింది. తన రాజీనామా ఆమోదించాలని చైర్మన్?ను మళ్లీ కలుస్తానంది.

పార్టీలో ఏర్పడిన విభేదాల కారణంగా కవిత ఈ నెల 3వ తేదీన బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసింది. ఆ వెంటనే చైర్మన్ ఫార్మాట్ లో రాజీనామా లేఖను తన అనుచరులతో చైర్మన్ కార్యాలయానికి అందజేసింది. తరువాత కవిత స్వయంగా చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి ఫోన్ చేసి, తన రాజీనామాను ఆమోదించాలని కోరింది. దీనిపై స్పందించిన గుత్తా తాను ప్రస్తుతం అందుబాటులో లేనని తర్వాత నిర్ణయం తీసుకుంటానని చెప్పాడు. కాని ఇప్పటికీ రాజీనామా ఆమోదం పొందలేదుకవిత రాజీనామాను చైర్మన్ ?ఎందుకు ఆమోదించలేదన్న విషయం చర్చనీయాంశమైంది. ఎంపీగా పోటీ చేసి ఓడిపోయిన కూతురిని ఎలాగైనా చట్టసభకు పంపాలని తండ్రి కేసీఆర్? అనుకున్నాడు. మార్గం అన్వేషిస్తుంటే స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ పదవి ఖాళీగా కనిపించింది. అప్పట్లో అధికారంలో ఉన్న గులాబీ పార్టీ చేతిలోనే స్థానిక సంస్థలు ఉన్నాయి కదా. స్థానిక సంస్థల్లో ఆ పార్టీ హవాయే నడుస్తోంది కదా. అందువల్ల కవిత నిజామాబాద్? స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా గెలవడం చాలా ఈజీగా జరిగిపోయింది.ప్రభుత్వం మారినా ఎమ్మెల్సీలకు ముప్పు ఉండదు కాబట్టి కాంగ్రెసు అధికారంలోకి వచ్చినా కవిత ఎమ్మెల్సీగా కొనసాగింది. బీఆర్ఎస్ తరఫున 2016లో



ఎన్నికైన ఎమ్మెల్సీ భూపతిరెడ్డి పార్టీ ఫిరాయింపు కారణంగా అనర్హత వేటుకు గురయ్యాడు. ఆయన పదవీ కాలం 2022 వరకు ఉంది. అయితే.. ఎన్నికైన తర్వాత ఆయన అనుసరించిన తీరుతో పదవి ఊడిపోయింది. ఆయనకున్న పదవీ కాలానికి అనుగుణంగా ఉప ఎన్నికను నిర్వహించారు. ఆ ఎన్నికలో కవిత గెలిచింది.వాస్తవానికి ఈ ఎన్నిక ప్రక్రియ కరోనా కారణంగా ఆలస్యమైంది. కవిత పదవీ కాలం 2028 జనవరి 4వ తేదీ వరకు ఉంది. ఇక కవిత నిజామాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల ఎమ్మెల్సీ కావడంతో ఆమె రాజీనామా అంశం ఇంకా పెండింగ్ లోనే ఉండే అవకాశం ఉందని చెబుతున్నారు. ఇందుకు కారణం? ప్రస్తుతం జడ్పీటీసీ, ఎంపీటీసీల పదవులు లేవు కదా. ముందుగా ఆ పదవులకు ఎన్నికలు జరగాల్సి ఉంది. ఆ తరువాతే ఎమ్మెల్సీ ఎన్నిక. మండలి చైర్మన్ కవిత రాజీనామాను ఆమోదిస్తే ఆరు నెలల్లో ఆ స్థానానికి ఉప ఎన్నికలు నిర్వహించాలిఅయితే స్థానిక సంస్థల ఎన్నికలు మరింత ఆలస్యం అయ్యే అవకాశాలు ఉన్నాయనే టాక్ వినిపిస్తోంది. ఈ కారణంతోనే కవిత రాజీనామాను ఆమోదించలేదని తెలుస్తోంది. ఇక కవిత నేరుగా చైర్మన్ ను కలిస్తే రాజీనామాను ఆమోదించక తప్పదు అంటున్నారు. ఆమె త్వరలో చైర్మన్?గుత్తా సుఖేందర్?రెడ్డిని కలుస్తానని చెప్పింది. ఆమె కలిస్తే గుత్తా ఆమోదిస్తాడా? లేదా పరిస్థితి వివరించి పెండింగ్?లో పెడతాడా? చూడాలి.

# సిరిసిల్లలో బూమ్ రాంగ్ అవుతోందా

**కరీంనగర్ :** కొంతకాలంగా సిరిసిల్ల కలెక్టర్ మీద భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఆయన ఎప్పుడు సిరిసిల్ల వెళ్ళినా సరే.. తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. కేటీఆర్ అనుచర వర్గం కూడా ఆ కలెక్టర్ మీద అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. గులాబీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సిరిసిల్లలో అడ్డగోలుగా అక్రమాలు జరిగాయని.. ఆ అక్రమాలను ప్రస్తుత సిరిసిల్ల కలెక్టర్ బయట పెడుతున్నారని.. రేవంత్ అందుకోసమే ఆయనను సిరిసిల్ల పంపించారని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. కేటీఆర్ ఏ స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసినప్పటికీ.. ఆయన అనుచరులు ఏ స్థాయిలో మండిపడినప్పటికీ అక్కడి కలెక్టర్ మాత్రం తన శైలిని మాత్రం మార్చుకోలేదు. వాస్తవానికి కేటీఆర్ అనుచరులు చేసిన అక్రమాలను బయటికి తీసే క్రమంలో ఆయన అదే దూకుడు కొనసాగించి ఉంటే బాగుండేది. కానీ ఓ నిర్వాసితురాలి విషయంలో ఆయన వ్యవహరించిన తీరు ఏకంగా హైకోర్టు దాకా వెళ్ళింది. ఆయనకు మాత్రమే కాదు.. ప్రభుత్వానికి కూడా మొట్టికాయలు పడేలా చేసింది.సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గా సందీప్ కుమార్ ఝా పనిచేస్తున్నారు. అయితే ఇటీవల ఆయన మిడ్ మానేరు నిర్వాసితురాలు వనభట్ల కవిత విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ఆయనకు పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆయన పట్టించుకోలేదు. పైగా ఆర్డీవో, ఎమ్మార్వోకు చెప్పి కేసులు నమోదు చేయించారు. దీంతో కవిత మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. అయితే గతంలో ఇదే పిటిషన్ మీద హైకోర్టుకు సందీప్ కుమార్ హాజరయ్యారు. ఆ సమయంలో ఆయన వేసుకున్న డ్రెస్ పట్ల హైకోర్టు తీవ్ర



అభ్యంతరం వ్యక్తం చేసింది. కోర్టుకు వచ్చే ప్రొసీడింగ్ తెలియదా.. కోర్టుకు వచ్చే విధానం ఇదేనా అంటూ కలెక్టర్ మీద హైకోర్టు తీవ్రస్థాయిలో మండిపడింది.కవిత మరొకసారి హైకోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో.. ఈసారి హైకోర్టు న్యాయమూర్తులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గతంలో బాధితురాలికి పరిహారం ఇవ్వాలని ఇచ్చిన తీర్పును యధావిధిగా అమలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. ఈ ఆదేశాలను సక్రమంగా అమలు చేయాలని ప్రభుత్వానికి.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి హైకోర్టు సూచించింది. అంతేకాదు కలెక్టర్ ను చూస్తే భయం వేస్తోందని.. ఆయన డ్రెస్సింగ్ సెన్స్ బాగోలేదని.. ఇలాంటి వ్యక్తి ప్రజలకు ఎలా సేవ చేస్తారని హైకోర్టు తీవ్రస్థాయిలో మండిపడింది. వాస్తవానికి ఇటీవలి కాలంలో ఒక కలెక్టర్ మీద ఈ స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేయడం ఇదే తొలిసారి. కేటీఆర్, ఆయన అనుచరులు అక్రమాలు వెలుగులోకి తేవాలని సందీప్ కుమార్ ని పంపిస్తే.. రేవంత్ లక్ష్యం నెరవేరకపోగా.. పైగా హైకోర్టు నుంచి చివాట్లు ఎదురయ్యాయని కాంగ్రెస్ నేతలు అంటున్నారు.

# అరికెపూడి గాంధీ ఆక్రమణలపై చర్చ

**హైదరాబాద్ :** శేర్లింగంపల్లి నియోజకవర్గంలో గులాబీ పార్టీ గుర్తు మీద 2023 లో జరిగిన ఎన్నికల్లో అరికెపూడి గాంధీ ఎమ్మెల్యేగా గెలిచారు. అంతకుముందు ఎన్నికల కూడా ఆయన విజయం సాధించారు. 2014లో జరిగిన ఎన్నికల్లోను ఆయన ఎమ్మెల్యేగా గెలుపును సందం చేసుకున్నారు. మొత్తంగా హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా రికార్డ్ సృష్టించారు. 2014లో జరిగిన ఎన్నికల్లో ఆయన తెలుగుదేశం పార్టీ గుర్తు మీద పోటీ చేసి గెలిచారు. అనంతరం మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో 2016లో ఆయన గులాబీ పార్టీలో చేరారు. అప్పట్లో ఆయన చేరికను కెసిఆర్ రాజకీయ పునరేకి కరణ గా పేర్కొన్నారు.ఇక 2023 లో జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచిన గాంధీ? ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీకి దగ్గరయ్యారు. కాంగ్రెస్ పార్టీ కూడా ఈయనకు ప్రజాప్రతిల కమిటీ చైర్మన్ పదవి ఇచ్చింది. అతడికి ఆ పదవిని ఇవ్వడాన్ని భారత రాష్ట్ర సమితి తప్పు పట్టింది. ఆ తర్వాత గులాబీ పార్టీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, గాంధీ మధ్య మాటల యుద్ధం సాగింది. ఒకానొక దశలో ఈ ఇద్దరు ఎమ్మెల్యేలు పరస్పరం దాడులకు పాల్పడతాం అన్నట్టుగా సంకేతాలు కూడా ఇచ్చారు. ఇరువురికి చెందిన అనుచరులు రచ్చ రచ్చ చేశారు. అప్పట్లో ఈ రెండు వర్గాల మధ్య జరిగిన సంఘటనలు హైదరాబాద్ లో సంచలనం సృష్టించాయి.కాంగ్రెస్ పార్టీకి గాంధీ దగ్గర కావడం వెనుక చాలా కారణాలు ఉన్నాయని అప్పట్లో భారత రాష్ట్ర సమితి ఆరోపించింది. ఇప్పుడిక సరికొత్త విషయాన్ని బయటపెట్టింది. గులాబీ పార్టీ నేత లక్ష్మారెడ్డి కీలక ఆధారాలను సేకరించి ఏకంగా రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానంలో ఫిర్యాదు చేశారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారంలో సర్వేనెంబర్ 307 లోని 100 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని గాంధీకి అక్రమంగా బదిలీ చేశారని లక్ష్మారెడ్డి తన ఫిర్యాదులో



పేర్కొన్నారు. సర్వే నెంబర్ 307 లో సీలింగ్ కింద ప్రభుత్వ భూమి ఉంది. మిగిలిన ప్రైవేట్ భూమిలో ఇప్పటికే కొంతమంది పూర్తిగా ఇండ్లు నిర్మించుకున్నారు.అక్కడ ఎటువంటి ప్రవేట్ భూమి లేదని.. అయితే తమ పేరు మీద ఉన్న 11 ఎకరాలు ఎప్పుడో అమ్మేసి వెళ్లిపోయిన జాహేద్ బేగం, షేక్ ఇమామ్, ఇషాన్ ఆమీన్ అనే వ్యక్తులను తీసుకొచ్చి.. వారి భూమిని గాంధీ కొన్నట్టుగా చూస్తూ మోసానికి తెర లేపారని లక్ష్మారెడ్డి ఆరోపించారు. వాస్తవానికి ఆ ముగ్గురి వద్ద ఎటువంటి భూమి లేదని.. అక్రమంగా రిజిస్ట్రేషన్ లు చేయించి 11 ఎకరాల భూమిని స్వాహా చేయడానికి పథకం రూపొందించారని లక్ష్మారెడ్డి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ 11 ఎకరాల భూమి ప్రభుత్వానికి సంబంధించిందని.. ఇందులో అక్రమంగా చేర్చిన వారి పేర్లను తొలగించాలని.. ఆర్డిఓ సర్టిపై చేసిన నాలా ప్రొసీడింగ్స్ రద్దు చేయాలని.. ఆ స్థలంలో బహుళ అంతస్తుల నిర్మాణానికి చేపడుతున్న ప్రణాళికలను అడ్డుకోవాలని ఆయన కోరారు.. లక్ష్మారెడ్డి హైకోర్టులో వేసిన పిటిషన్ లో ఎమ్మెల్యే గాంధీ, ఆయన భార్య శ్యామల దేవి, కుమార్తె నందిత, ఏడుగురు ప్రవేట్ వ్యక్తులు, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి, జిల్లా కలెక్టర్, ఆర్డీవో, కుత్బుల్లాపూర్ తహసీల్దార్ ను ప్రతివాదులుగా పేర్కొన్నారు.ఈ కేసును విచారించిన ధర్మాసనం భూ బదిలీపై కుత్బుల్లాపూర్ ఎమ్మార్వోకు ఫిర్యాదు చేయాలని.. ఒకవేళ ఆయన గనుక స్పందించకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయించాలని పేర్కొంది. ఎమ్మార్వోకు ఫిర్యాదు చేసే విషయమైతే.. తమ పిటిషన్ వెనక్కి తీసుకుంటామని.. లక్ష్మణ్ రెడ్డి తరఫున న్యాయవాది పేర్కొన్నారు. దానికి న్యాయవాది అనుమతులు జారీ చేస్తూ.. ఉత్తర్వులు ఇచ్చారు. దీంతో లక్ష్మారెడ్డి కోర్టును ఆశ్రయించే పనిలో ఉన్నారు. ఒకవేళ అదే జరిగితే ఈ భూ వ్యవహారం రాష్ట్రంలో సంచలనంగా మారే అవకాశం ఉందని తెలుస్తోంది.

## కేటీఆర్ అరెస్ట్ తప్పదు..
## కవిత పంచాయతీ వేరే అంశం

-మొదటిపేజీ తరువాయి

అబ్జర్వర్లు తెలంగాణలో పర్యటిస్తారు. బీసీ రిజర్వేషన్లపై బీజేపీ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే ఒక్కరోజులో బీసీ బిల్లుకు కేంద్రం ఆమోదం తెలపొచ్చు. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిపైన సీబీఐ విచారణ జరిపితే బాగుంటుంది. కవితది ఆస్తుల పంచాయతీ. కాంగ్రెస్‌తో కవితకు ఏంటి సంబంధం. కవితకు ప్రజల్లో ఏం ఇమేజ్ ఉంది?. దోపిడీ చేసిన వారిని ప్రజలు ఎందుకు ఆదరిస్తారు. ఫోన్ ట్యాపింగ్ పెద్ద కేసు, అందరి వాయిస్‌లు రికార్డు చేశారు. నాది, రేవంత్ రెడ్డిది రెండున్నర ఏళ్ల నుంచి గత ప్రభుత్వం రికార్డు చేసింది. నేను వాడిన జియో సిమ్ కార్డు నెంబర్ జియో సంస్థకు గత ప్రభుత్వం ఇచ్చింది. జియో సంస్థకు రాసిన లేఖ కూడా దొరికింది. ఫోన్ ట్యాపింగ్ చేసి గత ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిచింది. ఫార్ములా ఈ రేసు కేసులో కేటీఆర్ అరెస్ట్ తప్పదు. క్లియర్ ఆధారాలు ఉన్నాయి' అని చెప్పుకొచ్చారు.

## మెట్రో నష్టాలు.. తెలంగాణ ప్రభుత్వమే తేల్చుకోవాలి

-మొదటిపేజీ తరువాయి

మాట్లాడుతూ.. శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్రం ముందుకొచ్చిందని, దీనిపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని కేంద్రమంత్రి గడ్కరీ చెప్పారని అన్నారు. "భూసేకరణ త్వరగా పూర్తిచేస్తే.. ప్రాజెక్టుల నిర్మాణం త్వరగా అవుతుంది. మెట్రో విస్తరణలో సీఎం వ్యవహారశైలి సమంజసంగా లేదు. రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు రావాలని కోరుకునే వ్యక్తుల్లో ముందుంటా. ఆర్ఆర్ఆర్, మెట్రో విషయంలో ప్రోయాక్టివ్‌గా వ్యవహరించాం. హైదరాబాద్ మెట్రో ఇప్పటికే నష్టాల్లో నడుస్తోంది. మెట్రో నష్టాలు రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారం.. వారే తేల్చుకోవాలి. మెట్రోకు అన్ని రకాలుగా మా సహకారం ఉంటుంది. కాళేశ్వరంపై సీబీఐ ప్రతిపాదనలు అందాయి. ఆ అంశం పరిశీలనలో ఉంది. భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్ పార్టీలకు భాజపా భయం పట్టుకుంది. భారత రాష్ట్ర సమితితోనో, కాంగ్రెస్ తోనో కలిసే ప్రసక్తే లేదు. గతంలో ఆ రెండు పార్టీలు కలిసి ప్రభుత్వాలు నడిపాయి. తెలంగాణలో ఒంటరిగానే పోటీ చేస్తాం. బీసీ రిజర్వేషన్లకు అసెంబ్లీలో మద్దతిచ్చాం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి" అని కిషన్‌రెడ్డి అన్నారు.

## భారీ వర్షాలున్నాయి..
## అప్రమత్తంగా ఉండండి

-మొదటిపేజీ తరువాయి

ఉన్నప్పటికీ విద్యా సంస్థలు కూడా వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని కోరారు. హైదరాబాద్‌లో జీహెచ్ఎంసీ, హైడ్రాతోపాటు, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## బై ఎలక్షన్స్ లేనట్టే

-మొదటిపేజీ తరువాయి

కండువాలు అని వారు స్పీకరుకు వివరణ ఇచ్చినందువలన ప్రజలు నవ్వడం కూడా నిజమే కావచ్చు.. అంతమాత్రాన సాంకేతికంగా వారి మీద అనర్హత వేయడం సాధ్యం కాదు. ప్రజలు నవ్వడం అనేదే గనుక ప్రామాణికం అయితే, ఇదే ప్రజలు కేసీఆర్ పరిపాలన మొదలైన నాటి నుంచి నవ్వడం అలవాటు చేసుకుని బతుకుతున్నారు.కల్వకుంట్ల చంద్రశేఖర రావు అప్పట్లో అటు తెలుగుదేశంలోనూ ఇటు కాంగ్రెస్ పార్టీలోనూ ఎమ్మెల్యే లందరినీ ఖాళీ చేయించడమే తన జీవిత ధ్యేయం అన్నట్లుగా విచ్చలవిడిగా ఫిరాయింపులను ప్రోత్సహించారు. ఒక పార్టీ తరఫున గెలిచి తర్వాత గులాబీ దళంలో చేరిన వారు మంత్రి పదవులు కూడా పుచ్చుకుని అగ్ర నాయకులయ్యారు. తెలంగాణ ప్రజలకు ఇలాంటి అనైతిక రాజకీయాలను చూసి నవ్వే అలవాటు ఉంటే గనుక, వారు అప్పట్లోనే పగలబడినవి ఉండాలి. అప్పట్లో ఎంత మాత్రం నవ్వుకున్నారో మనకి తెలియదు. ఇప్పుడు జగదీశ్ రెడ్డి తదితర బిఆర్ఎస్ నాయకులు ఆశపడినంత మాత్రాన మళ్ళీ నవ్వుతారని గ్యారెంటీ కూడా లేదుసాంకేతికంగా గమనిస్తే బిఆర్ఎస్ తరఫున గెలిచి ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరి ఎంపీ ఎన్నికలలో కూడా పోటీ చేసిన దానం నాగేందర్ కు తప్ప మరెవ్వరికీ కూడా అనర్హత వేటుపడే భయం లేదు అని అనుకోవచ్చు. రాబోయే మూడేళ్ల పాటు కూడా ఎమ్మెల్యేలు ఫిరాయించారు అని నిందలు వేసుకుంటూ గడపడమే తప్ప భారత రాష్ట్ర సమితి చేయగలిగింది మరి ఏమీ లేదు అని కూడా విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.

**దానం తప్ప మిగిలిన వారు సేఫేనా**

నిర్ణీత గడువులోగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీం కోర్టు చెప్పిన తర్వాత.. ఆ ఎమ్మెల్యేలకు స్పీకరు నోటీసులు ఇచ్చి విచారించి, వివరణలు తీసుకోవడం జరిగింది. తాము పార్టీ మారలేదని, సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రిని కలిసినప్పుడు.. ఆయన జాతీయజెండా రంగులను పోలిన కండువాను మాత్రమే కప్పారని వారు వివరణ ఇచ్చారు. ఆ తర్వాత మళ్లీ భారాస వాళ్లు కూడా తమ వాదనలు, తమ వద్ద ఉన్న సాక్ష్యాలతో మళ్లీ కంప్లయింటు చేశారు. కానీ.. స్పీకరు తన విచక్షణాధికారాన్ని బట్టి నిర్ణయం తీసుకోవడానికి అవకాశం ఉంది. అయితే.. దానం నాగేందర్ కు మినహా మిగిలిన ఎమ్మెల్యేలకు పదవులకు పెద్ద ప్రమాదం ఉండకపోవచ్చునని పలువురు అంచనా వేస్తున్నారు.ఎమ్మెల్యేలు కాంగ్రెసు పార్టీ వారిగా మారిపోయి ఉండవచ్చు. కానీ.. క్రియాశీల సభ్యత్వం వంటి ఆధారం వచ్చిన తర్వాత తప్ప.. వారిని కార్నర్ చేయడం సాధ్యం కాదు. దానం నాగేందర్.. పార్టీ మారిన తర్వాత.. కాంగ్రెసు టిక్కెటుపై సికింద్రాబాద్ ఎంపీగా కూడా పోటీచేశారు గనుక.. ఆయన గురించి ప్రత్యేకంగా సాక్ష్యాలు ఆధారాలు ఇక అనవసరం. కానీ.. మిగిలిన వారు చెప్పిన బుకాయింపు వాదనలకు మన్నన దక్కితే వారికి ఇబ్బంది లేదు.రేవంత్ కప్పిన మూడురంగుల కండువా ఫోటోలను, రాహుల్ ను కలిసిన ఫోటోలను భారాస నేతలు సాక్ష్యాలుగా సమర్పిస్తున్నారు. కానీ వాటివల్ల వేటు వేయడం సాధ్యం కాదు. వేరే పార్టీ నాయకుడిని ఒక పార్టీ ఎమ్మెల్యే కలవడమే అనర్హతకు కారణం కావాలని వారు కూడా వాదించలేరు. ప్రజలకు ఏం చెబుతారు.. నియోజకవర్గ ప్రజలకు ఏం చెబుతారు? అని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి లాంటి వాళ్లు అడుగుతున్నారు. ఏం చెప్పాలో.. వారు నిర్ణయించుకోగలరు. ఆ పర్యవసానాలను వారు ఫేస్ చేసుకోగలరు. వారి గురించి గులాబీలకు ఆందోళన అనవసరంఇలా కాంగ్రెసు పార్టీలో ఉంటూ.. తాము పార్టీ మారలేదని స్పీకరుకు ఇచ్చిన వివరణలను చూసి ప్రజలు నవ్వుతారు కదా.. అని జగదీష్ రెడ్డి ఎద్దేవా చేస్తున్నారు. ప్రజలకు 'నవ్వేంత' చైతన్యం ఉంటే.. వారి ఫిరాయింపుల మీద భారాస పార్టీ కోర్టులో అనర్హత పిటిషన్లు వేసినప్పటినుంచి నవ్వుతూనే ఉండాలి.ఎందుకంటే.. కేసీఆర్ అధికారంలోకి వచ్చాక.. కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల నుంచి విచ్చలవిడిగా ఫిరాయింపులను ప్రోత్సహించి.. ఆ ఎమ్మెల్యేలకు మంత్రి పదవులను కూడా కట్టబెట్టిన పార్టీ వారిది. అలాంటి వారు.. తమ పార్టీనుంచి కొందరు వెళ్లగానే ప్రజాస్వామ్యం గురించి ఆందోళన చెందడం చూసి ప్రజలు నవ్వుకోవాలి కదా.. అని ప్రజలు భావిస్తున్నారు.

## ఎల్ అండ్ టీ ఔటేనా...

**హైదరాబాద్ :** హైదరాబాద్ మెట్రో రైలుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. తరచూ బెదిరింపులకు దిగుతున్న ఎల్ అండ్ టి సంస్థను మెట్రో రైలు కార్పొరేషన్ నుంచి తప్పించాలని భావిస్తున్నారు. ఇప్పటికే మెట్రో రైలు ఎండీగా ప్రారంభం నుంచి పనిచేస్తున్న ఎన్వీఎస్ రెడ్డిని తప్పించి ఆయన స్థానంలో మరొకరిని నియమించడంతో ఈ ప్రచారం మరింత ఊపందుకుంది. ఎల్ అండ్ టి సంస్థ చేతులో మెట్రో రైలు ఉంటే తాము అనుకున్నట్లుగా నగరంలో విస్తరణ జరగదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లు సమాచారం. అందుకే త్వరలోనే ఎల్ అండ్ టి సంస్థ కు హైదరాబాద్ మెట్రో రైలు బాధ్యతలను తప్పించాలని ఆయన నిర్ణయించినట్లు అధికార వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతుంది.2017లో ప్రారంభమైన... హైదరాబాద్ లో మెట్రో రైల్ 2017లో ప్రారంభమైంది. 29.14 కి.మీ. ఫేజ్-1 నెట్‌వర్క్‌ను ఎల్ అండ్ టీ సంస్థ నిర్వహిస్తోంది. అంటే దాదాపు ఎనిమిదేళ్ల నుంచి ఆ సంస్థ మెట్రో రైలు నిర్వహణ బాధ్యతలను చూస్తోంది. అయితే తరచూ తమకు నిర్వహణలో నష్టాలు సంభవిస్తున్నాయని తెలిపింది. ఛార్జీలు పెంచుకునేందుకు కూడా ఇటీవల తెలంగాణ ప్రభుత్వం అనుమతించింది. అలాగే పార్కింగ్ స్థలాల వద్ద కూడా రుసుము పెంచింది. అయినా సరే ఎల్ అండ్ టి సంస్థ తరచూ నష్టాలు వస్తున్నాయని చెబుతూ తమను

# మహోన్నత వ్యక్తి పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయ





**పండిట్ దీన్‌దయాళ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి..**
**దీన్‌దయాళ్ ఉపాధ్యాయకు ఘన నివాళి..**
**రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్ 25(సూర్యరేఖ)** పండిట్ దీన్‌దయాళ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.పండిత్ దీన్ దయాల్ జయంతిని భారతీయ జనతా పార్టీ నాయకులు గురువారం నిర్వహించారు.దీన్ దయాల్ జయంతి పురస్కరించుకొని నేతాజీనగర్ ప్రభుత్వ పాఠశాలలో రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి మొక్కలు నాటారు.అనంతరం ఆయన చిత్రపటానికి బీజేపీ నాయకులతో కలిసి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...గ్రామం అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపిన వ్యక్తి దీన్‌దయాళ్ అని కొనియాడారు. ఆయన రూపొందించిన అంత్యోదయ సిద్ధాంతాన్ని ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.ఆయన సేవలు చిరస్మరణీయమని భావితరాలకు ఆచరణీయమని పేర్కొన్నారు.దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా భాజపా ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం బీజేపీ ప్రభుత్వం కృషిచేస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.దేశంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై అంత్యోదయ పథకాన్ని ప్రవేశపెట్టిన మహనీయుడు అని పేర్కొన్నారు.అందరూ ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవడమే ఆయనకు మనం ఆయన కిచ్చి నివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్,శ్రీకాంత్ రెడ్డి,తలారి చిన్న జగన్,రామారావు,ఆదిమూల శేఖర్, ప్రభు దాస్, దినకర్, భాను రాంబాబు ప్రకాష్ శంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## నేడు సర్కిల్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు







**రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్25(సూర్యరేఖ)** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి అన్నారు.గురువారం సర్కిల్ కార్యాలయంలో యుసిడి అధికారులతో సమావేశం అయ్యారు.శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో ఒంటిగంటకు బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.బతుకమ్మ వేడుకలకు రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మహిళలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బతుకమ్మ వేడుకలలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్,కార్పొరేటర్లు తోకల శ్రీనివాస్ రెడ్డి పొడవు అర్చన జయప్రకాష్,ముంద్రా సంగీతగౌరీ శంకర్,లు పాల్గొనున్నారని తెలిపారు

## పండిట్ దీన్ దయాళ్ కృషితోనే.. స్వశక్తి భారత్





**పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయకు ఘన నివాళి..**
**రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్ 25(సూర్యరేఖ)**పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఆశయ సాధనకు కృషి చేద్దామని రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ అన్నారు.భారతీయ జన్ సంఘ్ వ్యవస్థాపకుల్లో ముఖ్యులైన పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా రాజేంద్రనగర్ చౌరస్తాలో డివిజన్ అధ్యక్షుడు సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. భారతీయ జన్ సంఘ్ వ్యవస్థాపకుల్లో ముఖ్యులైన పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా రాజేంద్ర నగర్ చౌరస్తాలో డివిజన్ అధ్యక్షుడు సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పండిట్? దీన్? దయాల్? ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వై.శ్రీధర్ మాట్లాడుతూ... రాజకీయాల్లో మానవతా దృక్పథంతో ఉండాలని సూచించిన మహనీయుడు అని కొనియాడారు. పండిత దీన దయాళ్ ఉపాధ్యాయను బీజేపీ నాయకులు కార్యకర్తలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. స్వేచ్ఛ సమానత్వమే ఆయన లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో కోరాని సదానంద్,మల్లేష్ యాదవ్ ఎస్.వాసు,హరి కిషన్ జి,సోల్కర్ రెడ్డి,వనిత రెడ్డి,జగన్,శ్రీకాంత్ రెడ్డి,రాహుల్ రెడ్డి,బండారి బాలకృష్ణ,రాజశేఖర్ రెడ్డి పవన్ మల్లేష్ చారి సరిత రెడ్డి అంబిక,విష్ణు వర్ధన్ రెడ్డి కె.పద్మావతి యాదయ్య విజయ్ యాదవ్ శివ రమాకాంత్ రాజు నాయక్ వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

## దీన్‌దయాల్ ఉపాధ్యాయ ఏకాత్మత మానవతా వాది.

**డివిజన్ బిజెపి అధ్యక్షుడు సూరెడ్డి వినయ్ రెడ్డి**



**రాజేంద్రనగర్,సెప్టెంబర్25(సూర్యరేఖ)** మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మధుబన్ కాలనీ చౌరస్తాలో డివిజన్ బిజెపి అధ్యక్షుడు సూరెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో దీన్‌దయాల్ ఉపాధ్యాయ జయంతిని గురువారం నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సూరెడ్డి వినయ్ రెడ్డి మాట్లాడుతూ...గ్రామం అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపిన వ్యక్తి దీన్‌దయాళ్ అని కొనియాడారు.ఆయన చరిత్రను ప్రతీ ఒక్కరు చదవాలన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్ ఓబీసీ రాష్ట్ర నాయకులు అడికే రాజు జగన్ అడికే మహేందర్ బొమ్మ రాజు నరసింహ బల్ల శ్రీనివాస్ యాదవ్ వై.ప్రభాకర్ గూడూరి అంజి శివాజీ ఉదయ్ కొండల రాజేష్ సోమేష్ కిషోర్,తదితరులు పాల్గొన్నారు.

## మరో 2 రోజుల వానలు

**హైదరాబాద్ :** హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలంగాణలోని పలు జిల్లాలకు భారీ వర్ష సూచన చేసింది.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన ఆవర్తనం గురువారం అల్పపీడనంగా, శుక్రవారం వాయుగుండంగా బలపడనుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఇది శనివారం నాటికి తీరం దాటే అవకాశం ఉందని, దీని ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, కొన్ని చోట్ల భారీ వర్షాలు నమోదవుతాయని అంచనా వేశారు. గురువారం మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, నల్లగొండ, సూర్యాపేటలో భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది. మిగిలిన జిల్లాల్లో ఉరుములు, మెరుపులతోకూడిన తేలికపాటి నుంచి ఒక మోస్తారు వానలు కురుస్తాయని, 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వెల్లడించింది. శుక్రవారం ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఇక శనివారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కుమ్రం భీం, మంచిర్యాల, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది

## ప్రేమపేరుతో నమ్మించి అత్యాచారం

**నల్గోండ :** హైదరాబాద్‌లోని తార్నాకలో దారుణం జరిగింది. ప్రేమ పేరుతో ముగ్గురు మైనర్ బాలికలను యాదగిరిగుట్టకు తీసుకెళ్లి అత్యాచారం చేశారు ముగ్గురు యువ కులు. ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో తొమ్మిదో తరగతి చదువుతున్న ముగ్గురు బాలికలకు మాయమాటలు చెప్పి.. సదరు యువకులు బడి ఎగ్గొట్టేలా చేశారు. ఆ యువకుల మాటలు నమ్మిన బాలికలు స్కూల్‌లో బతుకమ్మ వేడుకలు ఉన్నాయని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లారు. శనివారం యాదగిరిగుట్టకు దైవ దర్శనానికి తీసుకెళ్లి.. అక్కడ ముగ్గురు బాలికలపై ఆ యువకులు అత్యాచారానికి ఒడిగట్టారు. అనంతరం బాలికలను హైదరాబాద్‌లో వదిలిపెట్టి పరారయ్యారు. సాయంత్రం తార్నాకకు తిరిగొచ్చాక జరిగిన సంఘటనపై తల్లిదండ్రులకు సమాచారమిచ్చారు బాలికలు. బాలికల పేరెంట్స్ ఫిర్యాదుతో నిందితులను అదుపులోకి తీసుకున్నారు అల్వాల్ పోలీసులు. వారిపై ఫోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాలికలను మోసం చేసిన యువకులలో ఉఊఓఅ కాంట్రాక్ట్ ఉద్యోగి మధు, షాపింగ్ మాల్‌లో పనిచేసే వంశీ, పెట్రోల్ బంకులో పనిచేసే నీరజ్ ఉన్నట్లు గుర్తించారు పోలీసులు. కాగా, ఈ ముగ్గురు నిందితులతో పాటు.. లాడ్జి ఓనర్‌ను అదుపులోకి తీసుకున్నారు

## ఉద్యోగాలకు వెయిటేజ్

**హైదరాబాద్ :** ఆర్టీసీలో ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్లు డ్రైవర్లు, శ్రామిక్, ఇతర క్యాటగిరిలా వారిగా ఉద్యోగులు ఉన్నాయి. ఇందులో ప్రైవేట్ హైర్ బస్ డ్రైవర్లకు, ఔట్సోర్సింగ్ డ్రైవర్లకు 30% వెయిటేజ్ ఇవ్వాలని ఏఐటీయూసీ కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు టి.దివాకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆసిఫాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ రాజశేఖర్ కి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినపత్రం అందజేశారు. వినతి పత్రం ఇచ్చిన తర్వాత ఏఐటీయూసి అధ్యక్షుడు టి.దివా కర్ మాట్లాడుతూ.. గత 20 సంవత్సరాల నుంచి చాలీచాలని వేతనాలు తీసుకుంటూ ఆర్టీసీ సంస్థకు లాభాలు రావడంలోనూ ఆర్టీసీ సంస్థ అభివృద్ధి చెందడంలోనూ ప్రైవేట్ హైర్ బస్ డ్రైవర్లు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఇతర డిపార్ట్మెంట్లో నియామకాలు చేపట్టేటప్పుడు వేయిటేజ్ మార్కులు ఇస్తా రని, అలాగే ఆర్టీసీలో కూడా 30% మార్కుల నుంచి మొదటి ప్రాధాన్యత వీరికే ఇవ్వాల న్నారు. చాలిచాలని జీతాలతో పనిచేస్తున్న హైర్ బస్ డ్రైవర్లకు మొదటి ప్రాధాన్యత కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేయాలని, లేని పక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ జిల్లా కార్యదర్శి ఉపేందర్, ప్రైవేట్ హైర్ బస్ డ్రైవర్స్ యూనియన్ ఆసిఫాబాద్‌డిపో అధ్యక్షుడు మాధుసూధన్, ఉపాధ్యక్షుడు భాస్కర్, నాయకులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించండి లక్కీడ్రాలో బహుమతి పొందండి

**జగిత్యాల :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సుల్లో ప్రయాణించండి లక్కీ డ్రా లో బహుమతి లను పొందాలని జగిత్యాల ఆర్టిసి డి. ఎం. కల్పన కోరారు. గురువారం జగిత్యాల మీడియా కు ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ దసరా పండుగను పురస్కరించుకొని ప్రయాణికుల కోసం లక్కీ డ్రా లను ప్రవేశ పెట్టిందన్నారు. ఆర్టీసీలోని డీలక్స్, సెమీ డీలక్స్, సూపర్ లగ్జరి, లహరి, నాన్ ఏ.సి, ఏ.సి బస్సులలో ప్రయాణించే ప్రయానికులందరు లక్కీ డ్రా కు అర్హులన్నారు. ఈ దస రా వేళ సెప్టెంబర్ 27 నుంచి అక్టోబర్ 6 వరకు ప్రయాణించే ప్రయాణికులు తమ టిక్కెట్ల వెనుక తమ పేరు, చిరునామా, ఫోన్ నెంబర్ రాసి బస్టాండ్ లలో ఏర్పాటు చేసే లక్కీ డ్రా బాక్స్ లలో వేయాలని డి. ఎం. కోరారు. కరీంనగర్ రిజియన్ పరిధిలోని టిక్కె ట్ల ను సేకరించి అక్టోబర్ 8న డ్రా తీసి ముగ్గురు విజేత లను ప్రకటిస్తారని పేర్కొన్నారు.

# శ్రీరమణపురం కాలనీలో దుర్గామాత మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,సెప్టెంబర్25 (సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ లోని శ్రీరమణపురంలో ఏర్పాటు చేసిన దుర్గామాత వద్ద జరిగిన పూజా కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమే శ్వర్ రెడ్డి పాల్గొన్నారు.దేవి నవరాత్రుల సందర్భం గా రామంతాపూర్ శ్రీరమణపురంలో ఏర్పాటు చేసిన దుర్గామాతను దర్శించుకొని ప్రత్యేక పూజ లు పరమేశ్వర్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...చెడును అంతరించి ఆమహాశక్తి ఆశీస్సులతో ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ ఆయుఆరోగ్యాలు, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వారు కోరుకు న్నట్లు తెలపడం జరిగింది.దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాల ని సూచించారు.ఈ కార్యక్రమంలో మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

# రామంతాపూర్ లో ఘనంగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు





**మొక్కలు నాటిన మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్, కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు,డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా**

**ఉప్పల్,సెప్టెంబర్ 25 (సూర్యరేఖ)** ప్రధాని నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా భారతీయ జనతా పార్టీ నిర్ణయించిన సేవాపక్షం కార్యక్రమం లో భాగంగా గురువారం రామంతపూర్ డివిజన్ సేవాపక్షం కన్వీనర్ దర్శనల సుధాకర్,కో-కన్వీనర్లు పెంటం శైలేందర్,పలుగుల అంజయ్య పటేల్,ల ఆధ్వర్యంలో రామంతపూర్,పాండురంగ స్వామి దేవాలయం,చిన్న చెరువు వద్ద దీన్ దయళ్ ఉపాధ్యాయ జన్మదినం పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి ఘన నివాళులు అర్పిస్తూ,అమ్మ పేరు మీద ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వివిఎస్ఎస్ ప్రభాకర్ రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా,లు అమ్మ పేరు మీద మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ ప్రముఖులు పురుషోత్తం జీ,జగదీష్ జీ,బాలాజీ జీ,బీజేపీ నాయకులు చింతోజు శ్రీనివాస్ చారి, ముత్తినేని జగదీష్,వల్లపు జగన్ యాదవ్,తాళ్ల బాలకృష్ణగౌడ్,కొంపల్లి ఉప్పలయ్య నందకిషోర్ యాదవ్ శాగ రవి,వెంపటి శ్రీనివాస్ బొడ్డుపల్లి ముత్యం,జక్క పర్వతాలు,నాను సతీష్, ఉపేందర్ యాదవ్,బొడ్డుపల్లి బీమ్ మహేశ్వర్ రెడ్డి,బొడ్డుపల్లి ఆనంద్ నరసింహారెడ్డి,శర్మ,మల్లేష్ యాదవ్ పూనం బై,రమేష్,బ్రహ్మం,వేముల వెంకట్ రెడ్డి, ఈశ్వర చారి, లింగంచారి,తమ్మలి రవి మురళీధర్ చారి బన్సరి శివ సురేష్ తిరుపతయ్య మరియు మహిళా నాయకురాలు వీణ,స్వర్ణ సందే తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ డివిజన్ పరిధిలో భూగర్బ డ్రైనేజి సమస్యల పరిష్కారమే ధ్యేయం





**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్,సెప్టెంబర్25 (సూర్యరేఖ)** మల్లాపూర్ డివిజన్ పరిధిలో భూగర్భ డ్రైనేజి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషి చేస్తున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.మల్లాపూర్ డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ కాలనీ (ఈస్ట్)లో రూ 10 లక్షలు, కె.ఎల్.రెడ్డి నగర్ కాలనీలో రూ. 6.5 లక్షలతో చేపట్టే భూగర్భ డ్రైనేజీ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,మల్లాపూర్ కార్పొరేటర్,తో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మల్లాపూర్ డివిజన్ పరిధిలో మెరుగైన భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ లక్ష్యంగా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జనాభా కలుగునంగా మల్లాపూర్ పరిధిలో సంబంధిత అధికారులతో కలిసి నూతన పైప్లైన్ ఏర్పాట్లకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జలమండలి జీ.ఎం. సంతోష్ కుమార్,డిజిఎం సతీష్ మేనేజర్ సిరాజుద్దీన్ స్థానిక నాయకులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**బీఆర్ఎస్ నేతలు పిల్లి నాగరాజు,జెట్టా కిషోర్ ల ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం..**

**ఉప్పల్,సెప్టెంబర్ 25 (సూర్యరేఖ)** ఉప్పల్ భగాయత్ లోని బొప్పన్ చెరువుకట్ట మైసమ్మ తల్లి ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు గురువారం అన్నదాన కార్యక్రమం ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పిల్లినాగరాజు,జెట్ట కిషోర్ ల ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి,కట్ట మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే బీఎల్ఆర్ చేతుల మీదుగా అన్న ప్రసాద కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.



## ఏడుపాయల దుర్గమ్మను దర్శించుకున్న.. గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసినిరెడ్డి




**కొల్చారం,సెప్టెంబర్25(సూర్యరేఖ)**దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన మంజీరా నది తీరాన వెలిసిన ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీఏడుపాయల వన దుర్గభవాని మాత అమ్మవారిని గురువారం మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి దర్శించుకున్నారు.ఆమెకు పండితులు, స్వాగతం పలికారు.వనదుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు.శ్రీకూష్మాండదేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని ఆమె దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుహాసినిరెడ్డి మాట్లాడుతూ... ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని దుర్గమ్మను కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘసేవకులు బండారి గంగాధర్,మాజీ ఎంపీపీ సావిత్రిరెడ్డి,నాయకులు మీరాజ బుచ్చిరెడ్డి, ప్రవంతి,చిరంజీవి,సునీల్ యాదవ్,నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్వాన్ యూ.పి.హెచ్.సి1లో ఉచిత మెగా హెల్త్ క్యాంప్..




**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్ 24(సూర్యరేఖ)** దేశ ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు వాస్త నారీ సశక్త్ పరివార్ పేరున కార్వాన్ ఎంసిహెఛ్ పార్క్ ప్రక్కన గల యూ.పి.హెచ్.సి1 యందు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.30 వరకు ఘనంగా ఉచిత మెగా హెల్త్ క్యాంప్ డా.శ్రీకాంత్ పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డా.శ్రీకాంత్ మాట్లాడుతూ..జిల్లా ఆసుపత్రి వివిధ విభాగం నుండి 8 మంది డాక్టర్లు వచ్చి ఆరోగ్య శిభిరంలో సేవలు అందించారని తెలిపారు. భారీగా తరలివచ్చిన ప్రజలు ఉచిత వైద్య శిబిర సద్వినియోగం చేసుకున్నారని అవసరమైన వారికీ రక్త పరీక్షలు నిర్వహించడం జరిగిందని వైద్యుల సూచనల మేరకు ఉచిత మందులు సరఫరా చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నిలోఫర్ ఆసుపత్రి నుండి గైనకాలజిస్ట్ డాక్టర్ కీర్తి,పిల్లల డా.కర్రీ రత్నమాల,ఇనిస్ట్యూట్ మెంటల్ అండ్ హెల్త్ డా.శైనీ షోరం,ఉస్మానియా ఆస్పత్రి నుండి జనరల్ ఫిజిషియన్ డా.జే.అమృత,సరోజినీ కంటి ఆసుపత్రి నుండి ఆప్తమాలజిస్ట్ డాక్టర్ జాన్సీరాణి,ఉస్మానియా దంత ఆసుపత్రి నుండి దంత వైద్యులు స్నేహ కుమారి,చర్మ వైద్యులు డాక్టర్ సత్యం,గోలకండ డా.సత్యంలతో పటు ఆశ వర్కర్లు ఏ.ఎన్.ఎం లు,డేటా ఎంట్రీ ఆపరేటలు,స్టాఫ్ నర్స్ లు పాల్గొని రోగులకు సహాయ సహకారాలు అందించారు.

## ఘనంగా రామాయంపేటలో చిత్తారమ్మ దేవాలయంలో నవరాత్రి బ్రహ్మోత్సవాలు



**రామాయంపేట,సెప్టెంబర్25(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలోని శ్రీచిత్తారమ్మ దేవాలయంలో నవరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి.ఉత్సవాల నాలుగవ రోజు సందర్భంగా అమ్మవారు కూష్మాండ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో చతుష్షష్టి ఉపచారాలతో కుంకుమార్చన,నిత్య హెూమం, మంగళహారతులు నిర్వహించి అమ్మవారిని కోలవడం జరిగింది.అమ్మవారి అలంకారాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయ పరిసరాలు జైజయకారాలతో మారుమ్రోగగా వేదమంత్రోచ్చారణల మధ్య భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతిరోజూ భిన్న అలంకారాల్లో అమ్మవారు దర్శనమిస్తూ భక్తులకు కటాక్షం కురిపిస్తున్నారు. రేపు ఐదవ రోజు ఉత్సవాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు సాంస్కృతిక వేడుకలు నిర్వహించనున్నట్లు దేవాలయ కమిటీ సగర సభ్యులు తెలిపారు.

# పండిత్ దీన్ దయాళ్జీకి నివాళులు అర్పించి, మొక్కలు నాటిన దేవర శ్రీనివాస్,కార్పొరేటర్ దర్శన్



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్ 25(సూర్యరేఖ)** సేవాపక్షం 2025 సేవ పక్షోత్సవాల కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో గుడిమల్కాపూర్ డివిజన్ సేవా పక్ష కన్వీనర్ గోదా లక్ష్మీకాంత్ యాదవ్ కోకన్వీనర్లు జొన్నకుంటి మధుసూదన్ మనీష్ పర్యవేక్షణలో పండిత్ దీన్ దయాల్ జయంతి కార్యక్రమం,మొక్కలు నాటడం కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్,జియాగూడ డివిజన్ కార్పొరేటర్,బోయిని దర్శన్,బిజెపి గోల్కొండ జిల్లా ప్ర.కార్యదర్శి డిజ్వర్ సింగ్,లు పాల్గొని పండిత్ దీన్ దయాల్ చిత్రపటానికి పులా మాలలు వేసి నివాళులు అర్పించి,స్థానిక భూలక్ష్మి మాత ఆలయ ప్రాంగణం,న్యూ సత్యనారాయణ నగర్,రామ్ సింగ్ పురలో ప్రాంతాలలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో మాణిక్ ప్రభువు,ముక్క కృష్ణ గుప్త,ఈశ్వర్ జోషి రాధాకృష్ణ రాజేందర్ శర్మ సందేశ్ యాదవ్ గంగాధర్ శివయాదవ్ గిరిధర్ ఆకాష్ సింగ్ ప్రభుపూజారి రాజేష్ ముదిరాజ్ మల్లేష్ యాదవ్ వెంకటేష్ సాగర్,సునీల్ బోలె రాచర్ల దినేష్ రమణ శంకర్ సింగ్,తాళ్ల రాజేష్ తదితర స్థానిక నేతను పాల్గొన్నారు.

## చిలుకానగర్ మహిళాతో బీఆర్ఎస్ పార్టీ బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న కార్పొరేటర్ బన్నాల గీత





**ఉప్పల్,సెప్టెంబర్25 (సూర్యరేఖ)** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు పీపుల్స్ ప్లాజా,నెక్లెస్ రోడ్డులో జరిగిన బతుకమ్మ సంబరాలకు చిలుకానగర్ మహిళాతో భారీ ర్యాలీగా కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ బయలుదేరి వెళ్లి సంబరాల్లో పాల్గొన్నారు.మాజీ మంత్రి,సిరిసిల్ల శాసనసభ్యులు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు,ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు పీపుల్స్ ప్లాజా నెక్లెస్ రోడ్డు వద్ద జరిగిన తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పండుగ బతుకమ్మ పండుగ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించిన బతుకమ్మ సంబురాలు కార్య క్రమానికి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నా ల గీతప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మహిళాతో పాల్గొని బతుకమ్మ ఆడారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పండుగ బతుకమ్మ అని,యావత్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరుపుకునే పండగ బతుకమ్మ పండగని, దేశ విదేశాలకు ఈ పండుగ గొప్పతనాన్ని చాటి చెప్పిన ఘనత కేసీఆర్ దేనని గుర్తు చేశారు.దేశ విదేశాల్లో కూడా బతుకమ్మ పండుగను ఎంతో గొప్పగా జరుపుకుంటున్నారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మహిళ నాయకురాలు పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# రామంతపూర్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్,మహిళ మహిళ కార్పోరేటర్లు బండారు శ్రీవాణి వెంకట్రావు,కక్కిరేణి చేతన హరీష్..**



**ఉప్పల్,సెప్టెంబర్ 25(సూర్యరేఖ)** సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ వేడుకలు రామంతపూర్ చిన్న చెరువులో ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం రాత్రి రామంతపూర్ చిన్న చెరువు ప్రాంతంలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో మాది ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు,హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్,రాష్ట్ర నాయకులు బుర్ర రాజేశ్వర్,డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.మహిళ తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి ఆడి పాడారు.మాజీ ప్రెసిడెంట్ జగన్ యాదవ్ సీనియర్ మహిళా నాయకురాళ్లు కొంపల్లి పద్మ,గీతా రాణి,బండి పద్మ అంబటి భాగ్యలక్ష్మి తాళ్లమంగా,భోగాల అరుణ,ముత్తినేని ప్రేమలత, వీణ,కీర్తి,రాగడి లత గీత,లక్ష్మితో పాటు వందలాది మంది మహిళలు బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు.

## పారిశుద్ధ మహిళా కార్మికులకు చీరలు అందించిన మాజీ ఎంపీపీ

**నిజాంపేట,సెప్టెంబర్25(సూర్యరేఖ)** మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన పారిశుద్ధ మహిళ కార్మికులకు గురువారం తాజా మాజీ ఎంపీపీ సిద్దరాములు తన సొంత ఖర్చులతో మహిళలకు చీరలు అందించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ...గ్రామానికి ఎన్నో సేవలు అందిస్తున్న పరిశుద్ధ కార్మికులకు తన వంతు సహాయంగా బతుకమ్మ పండుగ సంద ర్భంగా చీరలను అందించామని తెలిపారు.వారి సేవలు గ్రామానికి ఎంతో ముఖ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు



## మహిళా ఉద్యోగినిల బతుకమ్మ ఆటపాట సంబురాలు..



**మందమర్రి,సెప్టెంబర్25(సూర్యరేఖ)** బతుకమ్మ పండుగను పురస్కరించుకుని జనరల్ మేనేజర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులు బతుకమ్మ ఆటపాట సంబురాల వేడుకను ఘనంగా నిర్వహించారు. ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ హాజరై బతుకమ్మ ఆటపాట సంబురాల వేడుకను ప్రారంభించారు.అనంతరం జిఎం మాట్లాడుతూ... ముందుగా మహిళ ఉద్యోగులందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు.ఇంతమంది బతుకమ్మ ఆటపాటల్లో పాల్గొన్నందుకు ఆనందాన్ని వ్యక్తం చేశారు. బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళలందరికీ చాలా ప్రత్యేకమైనదని వారు అన్నారు.ఈ సందర్భంగా బతుకమ్మ ఆటపాట సంబరాలలో ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు అందజేశారు.అలాగే దుర్గాదేవి ఆశీస్సులు అందరికీ ఉండాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం. విజయ ప్రసాద్,ఇన్చార్జ్ పర్సనల్ మేనేజర్ ఎండి.ఆసిఫ్,సీనియర్ సెక్యూరిటీ అధికారి రవి,సీనియర్ పర్సనల్ అధికారి శంకర్,జిఎం కార్యాలయంలోని అన్ని డిపార్ట్మెంట్ల హెచ్.ఒ.డిలు పాల్గొన్నారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలు జయప్రదం చేదాం భారీగా తరలిరండి.. అంబటి శ్రీనివాస్.



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్ 24(సూర్యరేఖ)**తెలంగాణ స్వాతంత్ర సమరయోధులు బడుగు బలహీనవర్గాల స్పూర్తి ప్రదాత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలు ఈ నెల 27న రవీంద్రభారతిలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి ఉత్సవ కమిటీ గౌరవ చైర్మన్ ఈరావత్రి అనిల్ చైర్మన్ కమ్మర్తపు మురళి రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరుగుతోందని జరుగుతుందని స్టేట్ యూత్ ప్రెసిడెంట్,తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం వైస్ ఛైర్మేన్,జయంతి ఉత్సవ కమిటీ నాయకులు అంబటి శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,సభాధ్యక్షులుగా వెనకబడిన తరగతుల సంక్షేమం రవాణాశాఖా మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రతేక్య అతిథులుగా మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు,కొండా సురేఖ వాకిటి శ్రీహరి,విశిష్ట అతిథులు కేంద్ర మంత్రి గంగపురం కిషన్ రెడ్డి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తదితర ప్రముఖులు రానున్నారని తెలిపారు.బాపూజీ 110వ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయడానికి,తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి 33 జిల్లాల పద్మశాలి సంఘాల నాయకులు,రాష్ట్ర యువజన సంఘం కార్యవర్గ సభ్యులు,33 జిల్లాల యువజన సంఘం కార్యవర్గ సభ్యులు,అదేవిధంగా వెనుకబడిన వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అంబటి శ్రీనివాస్ కోరారు.

## ఘనంగా బెల్లంపల్లిలో కలాలి నర్సయ్య మనుమడు వియాన్ జన్మదిన వేడుకను




**బెల్లంపల్లి,సెప్టెంబర్25(సూర్యరేఖ)** బెల్లంపల్లి నియోజకవర్గంలో కలాలి నర్సయ్య మనుమడు వియాన్ మొదటి పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ వేడుకలకు బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య సతీమణి దుర్గం జయతార హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ఈ సందర్భంగా గోమాస రాజం, దుగుట శ్రీనివాస్,కలాలి భీమయ్య,గోమాస వినోద్, కలాలి శ్రావణ్,కామెర ఉదయ్,తదితరులు పాల్గొని చిన్నారికి ఆశీస్సులు అందజేశారు.

## వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి..

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మందమర్రి,సెప్టెంబర్25(సూర్యరేఖ)** జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం జిల్లాలోని మందమర్రి మండలం బొక్కలగుట్ట గ్రామం గాంధారిఖిల్లా సమీపంలోని చెరువుకు గండి పడినందున మందమర్రి మండల తహసిల్దార్ సతీష్,నీటిపారుదలశాఖ డి.ఈ.శారద లతో కలిసి పరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో వర్షాలు కురుస్తున్నందున ఏర్పడే వరద పరిస్థితులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చెరువుకు పడిన గండి కారణంగా పోతున్న నీటి వలన ఎలాంటి ప్రమాదాలు ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వరద పరిస్థితులలో ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గణపతి రాథోడ్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్పిఐ (ఏ)రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తిరుపతి..



**మందమర్రి,సెప్టెంబర్25(సూర్యరేఖ)**రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అథవాలే)తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మండలంలోని క్యాతనపల్లి మున్సిపాలిటీకి చెందిన గుడికందుల తిరుపతిని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు పసుల రవికుమార్ నియామక పత్రం అందచేశారు. గురువారం పట్టణ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన తిరుపతిని ఆర్పిఐ జిల్లా అధ్యక్షులు ఎండి రహమత్ ఖాన్ ఆధ్వర్యంలో జిల్లా నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నియామకమైన తిరుపతి మాట్లాడుతూ...తనపై నమ్మకంతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ,మరోవైపు ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించే విదంగా తన వంతు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు గరిగ వెంకటేశ్వర్లు,ధర్మపురి శ్రీనివాస్,సీనియర్ నాయకులు లక్కాకుల శ్రీనివాస్,కార్యదర్శి దర్శనాల వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ ప్రకారం డ్రాపద్ధతిన మద్యం దుకాణాల కేటాయింపు..

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,సెప్టెంబర్25(సూర్యరేఖ)**జిల్లాలోని 73ఏ4మద్యం దుకాణాలలో డ్రాపద్ధతిన రిజర్వేషన్ ప్రకారం ఎస్సీ ,ఎస్టి,గౌడ కులస్తులకు మద్యం దుకాణాలను కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం జిల్లాలోని నస్పూర్ లోని ప్రతి గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా ఆబ్కారీ-మద్య నిషేధ, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి,జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి,జిల్లా గిరిజన అభివృద్ధి శాఖల అధికారులతో కలిసి మద్యం షాపుల రిజర్వేషన్ సంబంధిత డ్రా కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలోని 73 ఏ4 మద్యం దుకాణాలలో రిజర్వేషన్ ప్రకారం మద్యం దుకాణాలను డ్రా పద్ధతిన ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు.ఏజెన్సీ ప్రాంతమైన మందమర్రి మున్సిపల్ ప్రాంతంలోని 6మద్యం దుకాణాలను డ్రా పద్ధతిన కాకుండా షెడ్యూల్డ్ తెగల అభ్యర్థులకు కేటాయించడం జరిగిందని తెలిపారు.ఎస్సీలకు11, 22,26,36,42,45, 61,64,65,67 నంబర్లు గల దుకాణాలు,గౌడ కులస్తులకు 9,13,29,31, 37,59 నంబర్లు గల దుకాణాలను రిజర్వేషన్ ప్రకారం డ్రా పద్ధతిన కేటాయించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత సన్నిధిలో చండీ హెూమం







**నిజాంపేట,సెప్టెంబర్25(సూర్యరేఖ)** మండల కేంద్రంలో శ్రీదుర్గా మాత అమ్మవారు నాలువ రోజులో భాగంగా గురువారం కాత్యాయనీ దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారని గ్రామ పురోహితులు వేలేటి లక్ష్మణ శాస్త్రి అన్నారు.అలాగే దుర్గామాత ఉత్సవ కమిటీ గ్రామస్తుల సహకారంతో మహా చండీ హెూమం కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కోరిన కోరికలు నెరవేర్చే కాత్యాయనీ దేవి దుర్గాదేవి అని హైదరాబాద్ పురహితులు అనుఫ్ శర్మ,ఆధ్వర్యంలో మహాచండీ హెూమ కార్యక్రమం చేపట్టామన్నారు. మహాచండీ హెూమం కార్యక్రమంలో పాల్గొన్న భక్తజనులు అందరికీ అమ్మవారి కృపా కటాక్షాలు ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ అధ్యక్షులు చల్మేటి నాగరాజు, ఉపాధ్యక్షులు తమ్మలి రమేష్ కోశాధికారి తిరుమల గౌడ్ సదాశివలింగం రాములుగౌడ్ వీరమల్లు బాలయ్య వినయ్ గౌడ్ రంజిత్ గౌడ్ చంద్రకాంత్ గౌడ్ శివ కరుణాకర్,జిపి స్వామి పున్న వెంకటస్వామి నాయిని వెంకటేశం గుందు శ్రీకాంత్ నాగరాజు పంజా శ్రీనివాస్ తిరుపతి శ్రావణ్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నాచారంలో వాహనదారుల ట్రాఫిక్ కష్టాలకు ఇక చెక్





**కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్**

**ఉప్పల్,సెప్టెంబర్25 (సూర్యరేఖ)** నాచారం ప్రధాన రోడ్డు హబ్సిగూడ నుండి రాఘవేంద్ర నగర్ న్యూరాఘవేంద్రనగర్ శ్రీరాఘవేంద్రనగర్ అన్నపూర్ణకాలనీ ఇందిరానగర్ శాంతిగార్డెన్స్,రైతు బజార్ పరిసర కాలనీలతో పాటు జాన్సన్ గ్రామర్, సెయింట్ పీటర్స్,డెక్కన్ స్ప్రింగ్స్ వంటి విద్యాసంస్థలకు వెళ్లే వాహనదారులు గత చాలాకాలంగా తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కొంటున్నారు. హబ్సిగూడ నుండి ఈ ప్రాంతాలకు చేరే వాహనదారులకు రాఘవేంద్రనగర్ చౌదరి హార్డ్వేర్ ముందు ఉన్న ఓపెనింగ్ మూసివేయబడటంతో ఈఎస్ఐ హాస్పిటల్ వరకు వెళ్లి యూటర్న్ తీసుకొని రావాల్సి వస్తున్నది. దీనివల్ల పెరుగుతున్న దూరం వల్ల వాహనదారులు వాల్యూజోన్ ముందు ఉన్న ఓపెనింగ్ ద్వారా రాంగ్ రూట్లో ప్రయాణించవలసి వస్తోంది.దీని వల్ల తరచూ ట్రాఫిక్ రద్దీలు ప్రమాదాలు సంభవించడమే కాకుండా వాహనదారులకు ట్రాఫిక్ చాలానాలతో చాలా నష్టం వాటిల్లుతోంది. ఈ సమస్యను పరిష్కరించుటకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్,లు జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది.గురువారం సంబంధిత ఇంజనీరింగ్, ట్రాఫిక్ అధికారులు కార్పొరేటర్ తో కలిసి సమీక్షించి రాఘవేంద్రనగర్ చౌదరి హార్డ్వేర్ ముందు మూసివేసిన రోడ్డును తిరిగి తెలిసేందుకు పనులు ప్రారంభించడం జరిగింది.రోడ్డుమధ్య ఉన్న సెంట్రల్ మీడియన్ ను కొంతభాగాన్ని ఇరువైపులా తొలగించి విశాలమైన ఓపెనింగ్ ఏర్పాటు చేయించి స్కూల్ వ్యాన్లు పెద్ద కార్లు ఇంకా ఏవైనా పెద్ద వాహనాలు వస్తే సులువుగా యూటర్న్ చేసుకునే విధంగా విశాలవంతంగా ఓపెనింగ్ ఏర్పాటు చేయనున్నామని కార్పొరేటర్ తెలియజేశారు. ముందుగా ట్రాఫిక్ నియంత్రణ కోసం ట్రాఫిక్ కానిస్టేబుల్ ను నియమించి తరువాత ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయిస్తామని,అలాగే రోడ్డు మధ్యలో హైమాస్టర్ లైట్ ఏర్పాటు చేయిస్తామని కార్పోరేటర్ మరియు అధికారులు తెలియజేశారు. పనులు ప్రారంభించగానే సంబంధిత కాలనీ వాసులు చాలామంది కార్పొరేటర్ కు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ డిఈ.బాలకృష్ణ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు నాగరాజు, నాయక్,బీఆర్ ఎస్.నాయకులు సాయిజెన్ శేఖర్, కట్ట బుచ్చన్నగౌడ్, విఠల్ యాదవ్ సుగుణాకర్ రావు, వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యల పరిష్కరంకై ఎల్లప్పుడు బీజేవైఎం ముందుంటుంది






**బీజేవైఎం లంగర్ హౌస్ డివిజన్ అధ్యక్షులు నితీష్ రెడ్డి**

**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్24(సూర్యరేఖ)** లంగర్ హౌస్ డివిజన్ భారతీయ జనతా పార్టీ అనుబంధ బీజేవైఎం ఆధ్వర్యంలో సెలవుల రోజుల్లో కొనసాగుతున్న ప్రవేట్ పాఠశాలలను పర్యవేక్షించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేవైఎం లంగర్ హౌస్ డివిజన్ అధ్యక్షులు నితీష్ రెడ్డి పాల్గొని పర్యవేక్షించడం జరిగింది.ఈ సందర్భంగా నితీష్ రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలకు దసరా సెలవులు సెప్టెంబర్ 21నుంచి అక్టోబర్ 3 వరకు మొత్తం 13 రోజులు ప్రకటించిన లంగర్ హౌస్ ప్రాంతంలో శ్రీసాయి రామ్,శ్రీచైతన్య మోడల్ స్కూల్లతో పాటు మరి కొన్ని ప్రవేట్ పాఠశాలలు తెరచి ఉండడం పట్ల నితీష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.తాతల కాలం నుండి ప్రభుత్వం దసరా సెలవులను ప్రకటించి దేవి నవరాత్రుల ఉత్సవాలతో పాటు ఎంతో ప్రాముఖ్యతగా దసరా పర్వ దినాలను అత్యంత వైభవంగా జరుపుకొనుటకు ప్రభుత్వం సెలవులు ప్రకటిస్తే కొన్ని పాఠశాలలు విద్యార్థుల స్వేచ్ఛను కాలరాస్తున్నాయని అన్నారు.విద్యార్థుల చదువులు సమస్యల పట్ల బీజేవైఎం ఎల్లపుడు ముందుంటుందని నితీష్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉదయ్ గౌడ్,దినేష్ యాదవ్ అరుణ్ యాదవ్, రోహిత్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# సెక్రటేరియట్ ముట్టడికి వెలుతున్న అంగన్వాడీలు

**హైదరాబాదులో అరెస్ట్..**
**ఐసిడిఎస్ నిర్వీర్యం కుట్ర, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దుర్మార్గపు చర్య..**
**సిఐటియు మెదక్ జిల్లా అధ్యక్షురాలు బాలమణి..**

**రామాయంపేట,సెప్టెంబర్25 (సూర్యరేఖ)** ఐసిడిఎస్ నిర్వ్యార్యానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నాయని నిరసిస్తూ,సిఐటియు ఆధ్వర్యంలో తలపెట్టిన సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమానికి వెళుతున్న రామాయంపేట అంగన్వాడి ఉద్యోగులను హైదరాబాదులో పోలీసులు అరెస్టు చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షురాలు బాలమణి నేతృత్వంలో గురువారం సుమారు 50 మంది అంగన్వాడి ఉద్యోగులు రామయంపేట నుండి హైదరాబాదుకు తరలి వెళ్లారు. సెక్రటేరియట్ కు వెళ్లకముందే, పోలీసులు వీరిని అరెస్టు చేసి ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షురాలు బాలమని ఫోన్‌లో మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్ తో పాటు విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయడం కోసం నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని తెచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంతటి ప్రమాదకరమైన విధానాలకు వ్యతిరేకంగా నిలబడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉండగా, దీనికి భిన్నంగా ఐసిడిఎస్ ను మొత్తం నిర్వీర్యం చేసే కుట్రలో పాలు పంచుకుంటుందని ఆరోపించారు. ఇందులో భాగంగా ప్రీప్రైమరీ, పి.ఎం.శ్రీవిద్య పేరుతో 5సం.రాలలోపు పిల్లలను విద్యాశాఖకు అప్పగిస్తూ నిర్ణయం చేసిందన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్నాటక రాష్ట్రంలో ప్రీప్రైమరీ ఐసిడిఎస్ కే ఇచ్చారని,పక్కనున్న ఆంధ్రప్రదేశ్ లో కూడా ప్రీప్రైమరీ ఐసిడిఎస్ కే ఇచ్చారని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా ప్రీప్రైమరీ అమలు చేయాలనుకున్న అన్ని చోట్ల ఐసిడిఎస్ కే ఇచ్చారని,తెలంగాణ ప్రభుత్వం దీనికి భిన్నంగా వ్యవహరించడం సరైంది కాదన్నారు. ప్రీప్రైమరీ పి.ఎం.శ్రీవిద్యను అంగన్వాడీ కేంద్రాల్లోనే నిర్వహించాలని,విద్యా బోధనా బాధ్యతను అంగన్వాడీ టీచర్స్,హెల్పర్స్కు ఇవ్వాలని ఆమె



డిమాండ్ చేశారు. అందుకు అనుగుణంగా అంగన్వాడీ ఉద్యోగులకు అదనపు వేతనం చెల్లించాలన్నారు. దీంతో పాటు అంగన్వాడీలకు తప్పనిసరి చేసిన ఫేస్ క్యాప్చర్ (ఎఫ్.ఆర్.ఎస్) విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన సెల్ ఫోన్లు పని చేయటం లేదని,ఫేస్ క్యాప్చర్ కావట్లేదన్నారు. ఎఫ్.ఆర్.ఎస్ కు పోషకాహారానికి లింక్ పెట్టడం వల్ల చాలామంది పేదలు నష్టపోతున్నారని గుర్తు చేశారు. అంగన్వాడీ ఉద్యోగులకు 5జి నెట్ వర్క్ తో కూడిన మొబైల్ పోన్స్ ఇవ్వాలన్నారు. సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ రాష్ట్రంలో సుదీర్ఘకాలంగా పోరాడుతున్నారని,2023 సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో 24 రోజులు నిరవధిక సమ్మె చేయగా,గత ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిందన్నారు. గత ప్రభుత్వంతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అంగన్వాడీ టీచర్స్,హెల్పర్స్ కు అనేక హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో రూ. 18 వేలు వేతనం చెల్లిస్తామని, పి.ఎఫ్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఎన్నికల అనంతరం గత,ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని,అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. పైగా ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసి పేద ప్రజలతో పాటు అంగన్వాడీ ఉద్యోగులకు నష్టం కల్గించే చర్యలు చేపట్టడం మరింత బాధాకరమన్నారు. ఈ విధానాల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ టీచర్స్,హెల్పర్స్ తీవ్రమైన ఆందోళనకు గురవుతున్నారని, నిరుపేదలైన అంగన్వాడి వర్కర్స్,హెల్పర్స్ ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అరెస్టు అయన వారిలో అంగన్వాడీల ప్రాజెక్టు అధ్యక్షురాలు మంగ, కార్యదర్శి పద్మ శ్యామల, ఉపాధ్యక్షులు శోభ రాధ రాణి అంగన్వాడి ఉద్యోగులు దేవలక్ష్మి,పద్మతో పాటు పలువురు పాల్గొన్నారు.


# సెక్రటేరియట్ ముట్టడికి వెలుతున్న అంగన్వాడీలు





**హైదరాబాదులో అరెస్ట్..**
**ఐసిడిఎస్ నిర్వీర్యం కుట్ర,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దుర్మార్గపు చర్య..**
**సిఐటియు మెదక్ జిల్లా అధ్యక్షురాలు బాలమణి..**

**రామాయంపేట సెప్టెంబర్25(సూర్యరేఖ)** ఐసిడిఎస్ నిర్వ్యార్యానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నాయని నిరసిస్తూ,సిఐటియు ఆధ్వర్యంలో తలపెట్టిన సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమానికి వెళుతున్న రామాయంపేట అంగన్వాడి ఉద్యోగులను హైదరాబాదులో పోలీసులు అరెస్టు చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షురాలు బాలమణి నేతృత్వంలో,గురువారం సుమారు 50 మంది అంగన్వాడి ఉద్యోగులు రామయంపేట నుండి హైదరాబాదుకు తరలి వెళ్లారు. సెక్రటేరియట్ కు వెళ్లకముందే పోలీసులు వీరిని అరెస్టు చేసి ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షురాలు బాలమని ఫోన్ లో మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్ తో పాటు విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయడం కోసం నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని తెచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంతటి ప్రమాదకరమైన విధానాలకు వ్యతిరేకంగా నిలబడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉండగా, దీనికి భిన్నంగా ఐసిడిఎస్ ను మొత్తం నిర్వీర్యం చేసే కుట్రలో పాలు పంచుకుంటుందని ఆరోపించారు. ఇందులో భాగంగా ప్రీ ప్రైమరీ, పి.ఎం.శ్రీవిద్య పేరుతో 5 సం.రాలలోపు పిల్లలను విద్యాశాఖకు అప్పగిస్తూ నిర్ణయం చేసిందన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్నాటక రాష్ట్రంలో ప్రీప్రైమరీ ఐసిడిఎస్ కే ఇచ్చారని,పక్కనున్న ఆంధ్రప్రదేశ్ లో కూడ ప్రీ ప్రైమరీ ఐసిడిఎస్ కే ఇచ్చారని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా ప్రీప్రైమరీ అమలు చేయాలనుకున్న అన్ని చోట్ల ఐసిడిఎస్ కే ఇచ్చారని,తెలంగాణ ప్రభుత్వం దీనికి భిన్నంగా వ్యవహరించడం సరైంది కాదన్నారు. ప్రీప్రైమరీ, పి.ఎం.శ్రీవిద్యను అంగన్వాడీ కేంద్రాల్లోనే నిర్వహించాలని,విద్యా బోధనా బాధ్యతను అంగన్వాడీ టీచర్స్,హెల్పర్స్కు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. అందుకు అనుగుణంగా అంగన్వాడీ ఉద్యోగులకు అదనపు వేతనం చెల్లించాలన్నారు. దీంతో పాటు అంగన్వాడీలకు తప్పనిసరి చేసిన ఫేస్ క్యాప్చర్ (ఎఫ్.ఆర్.ఎస్) విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన సెల్ ఫోన్ లు పని చేయటం లేదని,ఫేస్ క్యాప్చర్ కావట్లేదన్నారు. ఎఫ్.ఆర్.ఎస్ కు పోషకాహారానికి లింక్ పెట్టడం వల్ల చాలామంది పేదలు నష్టపోతున్నారని గుర్తు చేశారు. అంగన్వాడీ ఉద్యోగులకు 5జినెట్ వర్క్ తో కూడిన మొబైల్ పోన్స్ ఇవ్వాలన్నారు. సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ రాష్ట్రంలో సుదీర్ఘకాలంగా పోరాడుతున్నారని 2023 సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో 24 రోజులు నిరవధిక సమ్మె చేయగా,గత ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిందన్నారు. గత ప్రభుత్వంతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అంగన్వాడీ టీచర్స్,హెల్పర్స్ కు అనేక హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో రూ. 18వేలు వేతనం చెల్లిస్తామని, పి.ఎఫ్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఎన్నికల అనంతరం గత,ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని,అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. పైగా ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసి పేద ప్రజలతో పాటు అంగన్వాడీ ఉద్యోగులకు నష్టం కల్గించే చర్యలు చేపట్టడం మరింత బాధాకరమన్నారు. ఈ విధానాల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ తీవ్రమైన ఆందోళనకు గురవుతున్నారని నిరుపేదలైన అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అరెస్టు అయన వారిలో అంగన్వాడీల ప్రాజెక్టు అధ్యక్షురాలు మంగ కార్యదర్శి పద్మ శ్యామల ఉపాధ్యక్షులు శోభ రాధ రాణి అంగన్వాడి ఉద్యోగులు దేవలక్ష్మి,పద్మతో పాటు పలువురు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులు నిరుపేదలకు వరం..

**ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**



**కౌల్చారం,సెప్టెంబర్25(సూర్యరేఖ)** మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ కౌల్చారం మండలం వివిధ గ్రామాలకు చెందిన 25 మంది లబ్ధిదారులకు రూ.6 లక్షలు చెక్కులు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ....బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు మరెన్నో మంచి సేవా కార్యక్రమాలు చేస్తుందంటూ బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గత ప్రభుత్వంలో 60 శాతం చెక్కులను పంపిణీ చేసినట్లు,గత ప్రభుత్వం 15 శాతం మాత్రమే చేస్తున్నట్లు ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గౌరీశంకర్, మాజీ ఎంపీపీ మంజుల,సీనియర్ నాయకులు ముత్యం ప్రవీణ్ కుమార్ సంతోష్ కుమార్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఆరె. రవీందర్ ఆర్.బాగారెడ్డి, మాజీ ఎంపీటీసీ భాగ్యలక్ష్మిసిద్ధిరాములు గౌరీ శంకర్, యాదగౌడ్ గిరిజల్ల నరేష్ రాజేష్ ఏగొండ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## లాభాల వాటా విషయంలో ప్రభుత్వం ఒంటెద్దు పోకడ..



**మందమర్రి,సెప్టెంబర్25,(సూర్యరేఖ)** లాభాల వాటా విషయంలో ప్రభుత్వం, యాజమాన్యం ఒంటెద్దు పోకడగా ప్రవర్తించారని బ్రాంచ్ సెక్రటరీ శైలేంద్ర సత్యనారాయణ అన్నారు. గురువారం మందమరి ఏరియా కేకే5 గనిని సందర్శించిన ఆయన కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...మేము నికర లాభాల నుండి 35శాతం అడిగామని కానీ ప్రభుత్వం,సింగరేణి యాజమాన్యం కలిసి ఒంటెద్దు పోకడతో 34శాతంతో సరిపెట్టారని అన్నారు. అలాగే కాంట్రాక్టు కార్మికులకు పదివేల రూపాయలు చెల్లించాలని కోరామని,కానీ రూ.5500 వేలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. సొంత ఇంటి పథకం పెరిక్స్ఈ ఇన్కమ్ టాక్స్ మారుపేర్ల విషయం కొత్త గనులు తదితర అంశాలను దసరా తర్వాత యూనియన్ తో యాజమాన్యం చర్చిస్తామని అన్నారని తెలిపారు. కేకే5 గనికి నాణ్యమైన డ్రిల్ రాడ్స్ లేక కోల్ కట్టర్ కార్మికులకు ఇబ్బంది అవుతుందని,ఈ సారి జరబోయే స్ట్రక్చర్ సమావేశంలో చర్చించి నాణ్యమైన డ్రిల్ రాడ్స్ తెప్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్, అసిస్టెంట్ సెక్రటరీ సోమిశెట్టి రాజేశం,పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, పంగ చంద్రశేఖర్,బుక్య రాజేందర్,భగవాన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

## వరల్డ్ బ్యాంక్ నుండి రూ.100 కోట్ల విపత్తు సహాయ నిధులు కోరిన ఎమ్మెల్యే మదన్మోహన్



**కామారెడ్డి,సెప్టెంబర్25(సూర్యరేఖ)**గత 100 సంవత్సరాలో ఎన్నడూ లేని విధంగా ఇటీవల ఎల్లారెడ్డి నియోజకవర్గంలో కురిసిన భారీ వర్షాలు వరదలు ప్రజల జీవనాన్ని పూర్తిగా దెబ్బతీశాయి. అనేక గ్రామాలు ముంపుకు గురై పంటలు నాశనం కాగా,వందలాది ఇళ్లు కూలిపోయాయి. రహదారులు ధ్వంసమై గ్రామాల మధ్య రవాణా సౌకర్యం దెబ్బతింది. తాగునీటి వనరులు చెడిపోయి,విద్యాసంస్థలు కూడా నష్టపోయాయి. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్మోహన్ వరల్డ్ బ్యాంక్ గ్లోబల్ ఫెసిలిటీ ఫర్ డిజాస్టర్ రిడక్షన్ అండ్ రికవరీకు విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ పునరావాసం, పునర్నిర్మాణం భవిష్యత్ విపత్తులకు సన్నద్ధత కోసం కనీసం రూ.100 కోట్ల విపత్తు సహాయ నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ నిధులను కింది రంగాల పునరుద్ధరణకు వినియోగించాలనే ప్రతిపాదనను ఎమ్మెల్యే సమర్పించారు.

# కుల వివక్షత,కులోన్మాద, మతోన్మాదాలకు వ్యతిరేకంగా పోరాటాలు





**నారాయణపేట,సెప్టెంబర్25(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలంలో బిజ్వార్ శ్రామిక భవన్లో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ కార్యదర్శి సిద్దు అధ్యక్షతన,జరిగినసభలో ఎం.కృష్ణ, సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు, ముఖ్యవక్తగా మాట్లాడుతూ...కుల నిర్మూలన ఆచరణత్మక కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 24 నుండి 30 వరకు సత్య సోదక్ సమాజ్ ఆవిర్భావ సభలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తామన్నారు. మనుషులందరు సాంఘిక సమానత్వము, సామాజిక న్యాయం,ప్రజాస్వామిక విలువలకై సమ సమాజనిర్మాణం కోసం ఐక్యమవ్వాలని పిలుపునిచ్చారు.ప్రపంచంలో ఎక్కడ లేని కులవ్యవస్థ భారతదేశంలో ఉందన్నారు.దీని లక్ష్యంగా మహాత్మ జ్యోతిరావు పూలే 1873 సెప్టెంబర్ 24 న,సత్య శోధక్ సమాజ్ ఏర్పరిచి చాతుర్వర్ణ వ్యవస్థ వర్ణ వ్యవస్థకు దారి తీసి పాత వర్ణ వ్యవస్థలో వారసులుగానే బ్రాహ్మణ క్షత్రియ వైశ్య, శూద్ర అతిసూద్రకులాలు దళితులుగాని ఉన్నారు. ప్రత్యమ్నయ బానిసలుగా నిచ్చెన మెట్ల వంటికుల వ్యవస్థ కొనసాగిందన్నారు.సామూహిక కార్యక్రమాల్లో కానీ దేవాలయాలు పెళ్లిళ్లు పాఠశాలలు త్రాగునీటి వివక్షత పాటించే వారు మనుషుల మధ్యకులం,బ్రాహ్మణీయ భావజాలం ఆటంకిగా పంచములనే అంటరాని దక్కకుండావారిని అడ్డుకున్నారు.మహాత్మ జ్యోతిబాపూలే భార్యసావిత్రి బాయికి చదువు నేర్పించి,మహిళలకు పాఠశాలలో నెలకొల్పి, విద్యను నేర్పించారు.మూఢనమ్మకాలు సాంఘిక దురాచారాలను నిరసించారు.అంబేద్కర్ పూలేను ఆదర్శంగా తీసుకొని సామాజిక మార్పు కులాం తర వివాహాలను ప్రోత్సహించారు. రిజర్వేషన్లను, హక్కులకై సమానత్వం కై పోరాటం కొనసాగించారు. బిజ్వార్ శ్రామిక భవన్ లో 152వ సత్యశోదక్ సమాజ్ ఆవిర్భావ సభలో కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి సలీమ్,పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్దు,ఏఐపీ కేఎంఎస్ జిల్లా నాయకులు కే. మల్లేష్ రైతు సంఘం నాయకులు లొట్టిగో విందు, పొర్ల నరసింహులు టి.ఎల్లప్ప,డి.రవి,బొడ్డ పొలనరసింహులు గుయ్యలి రవి,పిరికి రాము,పాల్గొ న్నారు.

# గ్రామాల సమస్యలపై కొల్చారం మండల అధికారులతో ఎమ్మెల్యే రివ్యూ మీటింగ్





**పంచాయతీ కార్యదర్శుల సేవలు అభినందనీయం ఎమ్మెల్యే..**

**కొల్చారం,సెప్టెంబర్25 (సూర్యరేఖ)** కొల్చారం మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారి జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ అధ్యక్షతన మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక అధికారులతో మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం సమస్యలు మిషన్ భగీరథ తాగునీటి సరఫరా తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.ఏడాదికాలంగా పంచాయతీ కార్యదర్శులకు నిధులు రాకున్నా అప్పులు చేసి ఇంట్లో బంగారాన్ని కుదువ పెట్టి గ్రామపంచాయతీలలో అభివృద్ధి పనులు పంచాయతీ కార్యదర్శులు చేస్తున్నారని ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు సేవలను ఎమ్మెల్యే కొనియాడారు.మండలంలో ఒక గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రామ జనాభాకు అనుగుణంగా రూ.2 నుండి రూ.5 లక్షల వరకు అప్పులు చేసేలేదన్నారు.రెండు సంవత్సరాలుగా పంచాయతీ పాలకవర్గాలు లేకపోవడం ఏడాదికాలంగా ప్రభుత్వం నిధులు రాకుండా గ్రామపంచాయతీలను పంచాయతీ కార్యదర్శులు నెట్టుకు వస్తున్నారన్నారు.గ్రామపంచాయతీ కార్యదర్శులు పై భారం తగ్గాలంటే ప్రతి ఆవాసానికి మిషన్ భగీరథ తాగునీరు సరఫరా కావాలని ఆ దిశగా మిషన్ భగీరథ అధికారులు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మిషిన్ భగీరథ అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఉపాధి హామీ పథకంలో ప్రహరీ గోడల నిర్మించేలా ప్రతిపాదన లను సిద్ధం చేయాలని ఎంఈఓ సత్యనారాయణరావును ఆదేశించారు. కొంగోడు, అంసన్పల్లి వసరం తండాలో రెవెన్యూ అటవీ శాఖల మధ్య వివాదంతో రైతులకు గతంలో పట్టాలు ఇచ్చినప్పటికీ ఇంకా రైతులు పంటలు సాగు చేసుకోవడం లేదని వెంటనే ఆ సమస్య పరిష్కరి రెండు సంవత్సరాలుగా పంచాయతీ పాలకవర్గాలు లేకపోవడం ఏడాదికాలంగా ప్రభుత్వం నిధులు రాకుండా గ్రామపంచాయతీలను పంచాయతీ కార్యదర్శులు నెట్టుకు వస్తున్నారన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు పై భారం తగ్గాలంటే ప్రతి ఆవాసానికి మిషన్ భగీరథ తాగునీరు సరఫరా కావాలని ఆదిశగా మిషన్ భగీరథ అధికారులు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మిషిన్ భగీరథ అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఉపాధి హామీ పథకంలో ప్రహరీ గోడల నిర్మించేలా ప్రతిపాదన లను సిద్ధం చేయాలని ఎంఈఓ సత్యనారాయణరావును ఆదేశించారు. కొంగోడు, అంసన్పల్లి వసరం తండాలో రెవెన్యూ అటవీ శాఖల మధ్య వివాదంతో రైతులకు గతంలో పట్టాలు ఇచ్చినప్పటికీ ఇంకా రైతులు పంటలు సాగు చేసుకోవడం లేదని వెంటనే ఆ సమస్య పరిష్కరించేలా చర్య తీసుకోవాలని తహసిల్దార్ శ్రీనివాసచారికి ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఫిక్ ఉన్నిసాబేగం డిప్యూటీ తహసిల్దార్ నాగవర్ధన్ ఎంపీ ఓ కృష్ణవేణి మండలంలోని పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# రానున్న రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం...అధికారులు అప్రమత్తంగా ఉండలి

**కామారెడ్డి,సెప్టెంబర్25(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లాలో ధన,ప్రాణ నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ గురువారం సాయంత్రం అత్యవసరంగా అధికారులతో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్లో ఆదేశించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రానున్న రెండు రోజులు జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ సూచనలు ఉన్నందున ఇటీవల జిల్లాలో సంభవించిన భారీ వర్షాల వలన కలిగిన పరిణామాలను దృష్టిలో ఉంచుకొని జిల్లాస్థాయి నుడి గ్రామస్థాయి వరకు అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలను అప్రమత్తం చేసి ధన,ప్రాణ నష్టం కలగకుండా చూడాలని ఆదేశించారు.ఈమధ్య భారీ వర్షాల వలన కలిగిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అప్రమత్తంగా ఉండి ప్రభుత్వ అధికారుల సూచనలను పాటిస్తూ అత్యవసరమైతే తప్ప ఇండ్ల నుంచి బయటకు రావద్దు,చేపలు పట్టడానికి నీటివనరుల వద్దకు వెళ్ళవద్దు,ప్రమాదకరంగా ప్రవహించే వాగులు వంకలకు దూరంగా ఉండాలి లోలెవెల్ బ్రిడ్జిలు వంతెనలపై నుండి ప్రయాణాలు చేయరాదు విద్యుత్ స్తంభాలను ముట్టుకోరాదని ప్రజలకు సూచించారు.ఈ టెలికంఫరెన్స్ లో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి,జిల్లా అదనపు కలెక్టర్లు విక్టర్,చందర్ నాయక్ ఆర్డీవోలు ఇరిగేషన్ సిఇ



ఇరిగేషన్,ఆర్ అండ్ బి విద్యుత్తు, పంచాయతీరాజ్ ఇంజనీర్లు మున్సిపల్ కమిషనర్లు డిపిఓ సిపిఓ డిఎల్పివోలు తదితరులు పాల్గొన్నారు

## మోదీ నమో ఫొటో ఎగ్జిబిషన్ ప్రతి ఒక్కరికి చూపి పార్టీ పటిష్టపడటానికి కృషి ..

ప్రభు పూజారి




**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్25(సూర్యరేఖ)** భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ 11ఏళ్లలో సాధించిన ప్రగతి,నరేంద్రమోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు,ప్రధాని జీవిత చరిత్రను తెలియజేస్తూ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్లో ఏర్పాటు చేసిన నమో ఫొటో ఎగ్జిబిషన్ పార్టీ శ్రేణులతో కలసి భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయం సహ కారదర్శి ప్రభు పూజారి సందర్శించారు.ఈ సందర్భంగా ప్రభు పూజారి మాట్లాడుతూ...భారత ప్రధాని నరేంద్రమోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా పక్షం కార్యక్రమాల్లో భాగంగా సెప్టెంబర్ 22నుంచి 25వరకు కొనసాగు ఈ ఎగ్జిబిషన్ ప్రతి ఒక్కరు చూడదగినదని,తమతో పటు ఇతరులకు ఎగ్జిబిషన్ చూపించి ప్రధాని నరేంద్రమోదీ స్ఫూర్తిదాయక క్షణాలు,చారిత్రాత్మక నిర్ణయాలు,అభివృద్ధి కార్యక్రమాల ఫొటోలు వివరాలు వెల్లడించి పార్టీ పటిష్ట పరచడానికి పాటుపడాలన్నారు.

## పేట శక్తి పీఠంను దర్శించుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను..సీరియల్, సినీ నటి కుమారిదుర్గ





**నారాయణపేట,సెప్టెంబర్25 (సూర్యరేఖ)** జిల్లా కేంద్రంలోని శ్రీసంత్ మఠమూల మహా సంస్థానం శక్తిపీఠం ఆధ్వర్యంలో శ్రీదేవిశరన్నవ రాత్రి బ్రహ్మోత్సవాలలో నాలుగవ రోజు శక్తి పీఠం అమ్మవారు శ్రీకాత్యాయని దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ప్రముఖ తెలుగుసీరియల్,సినీ నటీ కుమారి దుర్గ పేట శక్తి పీఠంను దర్శించుకుని బ్రహ్మోత్సవాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి హెూమము లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నటి కుమారి దుర్గ మాట్లాడుతూ..పేట శక్తి పీఠంను దర్శించుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.సాయంత్రం జ్ఞానయజ్ఞంలో భాగంగా జరిగిన ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమంలో పూజ్య డా.స్వామి శాంతానంద పురోహిత్ భక్తులను ద్దేశించి ప్రవచనం చేయగా ఇట్టి కార్యక్రమానికి సీరియల్,సినీ నటీ కుమారి దుర్గ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.మధ్యాహ్నం రాత్రి రెండుపూటలా వందలాది మంది భక్తులకు అన్నదానం చేపట్టారు. ఇట్టి కార్యక్రమాలలో శక్తిపీఠం ట్రస్టుభ్యులుఉట్కూర్ విభావసు పురోహిత్, దోమ సుధాకర్,నంది రాజశేఖర్,కర్నె గంగాధర్ రెడ్డి,తదితర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దీన్ దయాళ్ జన్మదినం యువజ్యోతి మొక్కలు నాటే కార్యక్రమం..




**రామయంపేట,సెప్టెంబర్25 (సూర్యరేఖ)**దీన్ దయాళ్ ఉపాధ్యాయ జన్మదినం సందర్భంగా మై భారత్ యువభారత్ రామాయంపేట యువ జ్యోతి ఆధ్వర్యంలో గురువారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా రావి,తులసి మొక్కలను జూనియర్ కళాశాల మైదానంలో యువజ్యోతి కోఆర్డినేటర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో జ్యోతి స్పోర్ట్స్ క్లబ్ ఫుట్బాల్, క్రీడాకారులు నాటారు.ఈ సందర్భంగా యువజ్యోతి కోఆర్డినేటర్ సత్యనారాయణ మాట్లాడుతూ... ఏకాకృత పాలన ప్రజల ఐకమత్యం కోసం పోరాటం చేయడమే కాకుండా తన ప్రాణాలను కూడా లెక్కచేయకుండా త్యాగం చేసి మరణాంతరం కూడా జీవించిన విశ్వమానవుడని ఆయన అడుగుజాడల్లో అందరు నడవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అభిరామ్ శశి మహేష్,చందు,మనోజ్ కుమార్,లడ్డు విష్ణు,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మాదకద్రవ్యాల ప్రభావం చూపకుండా ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలి

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



**కామారెడ్డి,సెప్టెంబర్25(సూర్యరేఖ)**జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మాదకద్రవ్యాల నియంత్రణ కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...మాదకద్రగాలకు లోనైన వారు విచిత్రంగా ప్రవర్తిస్తూ బాహ్య ప్రపంచాన్ని మరిచి అసాంఘిక చర్యలకు పాల్పడతారని అన్నారు. జిల్లాలో యువత,విద్యార్థులు మదకద్రవ్యాల బారిన పడకుండా ఎక్సైజ్ పోలీస్ విద్య,సంక్షేమ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. హైస్కూల్ ఇంటర్మీడియట్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన యాంటీ నార్కోటిక్ బృందాలు చురుగ్గా పనిచేయాలని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. జిల్లాలోని అటవీ ప్రాంతాలలో గంజాయి మొక్కలు పండిస్తున్నట్టు అనుమానాలున్నాయని అధికారులు నిఘా ఉంచాలని ఆదేశించారు.జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ...జిల్లాలో మాదకద్రవ్యాల రవాణా జరుగకుండా జిల్లా వ్యాప్తంగా పోలీస్ దాడులను నిర్వహిస్తున్నామని జిల్లా సరిహద్దుల వద్ద ప్రత్యేక నిఘా ఉంచి జిల్లాలో మాదకద్రవ్యాల ప్రభావం లేకుండా చూస్తున్నామని,విద్యా సంస్థలలో విద్య,ఎక్సైజ్ శాఖల సమన్వయంతో విద్యార్థులకు మార్గద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలను వివరిస్తున్నామని,అడవి ప్రాంతాల్లో గంజాయి సాగు జరగకుండా ప్రత్యేకంగా చర్యలు చేపడతామని తెలిపారు.ఆర్టీసీ బస్సులలో ఆర్టీసీ శాఖ కూడా తనిఖీలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ చైతన్యరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్,ఎక్సైజ్ సూపరింటిండెంట్ హనుమంతరావు డీఈఓ రాజు, పోలీస్,తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఝూరసంగంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.





**అందోల్,సెప్టెంబర్ 25 (సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా జరసంగం మండల కేంద్రంలోని స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 2011-12 మధ్య చదువుకున్న పూర్వవిద్యార్థులు గురువారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులందరు ఒకరినొకరు పలుకరించుకుంటూ మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు.ఉపాధ్యాయులకు పూలమాలలు వేసి జ్ఞాపికలను అందజేశారు.పాఠశాలకు ఫర్నిచర్‌ను అందజేశారు.పూర్వ విద్యార్థులు గురువులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.అనంతరం ఫోటోలు దిగి మధుర స్మృతులను నెమరువేసుకున్నారు.ఈ సమ్మేళనంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు శివకుమార్,ప్రశాంత్, మోసిన్ సిరాజోద్దీన్ ఇబ్రహీం విజయ్ చంద్రశేఖర్ ప్రవీణ్ కుమార్ కపిల్ రాజు పవన్ స్వామి రమాదేవి నాగలక్ష్మి శోభారాణి సుమలత జెస్సికా తదితరులు పాల్గొన్నారు..

# ఈసారైనా బతుకమ్మ చీరలు అందేనా.?






**స్వయం సహాయక సంఘాల మహిళలకే అని ప్రచారం..**
**సభ్యులుగా లేని మహిళ పరిస్థితి ఏంటి.!**

**మాసాయిపేట,సెప్టెంబర్25(సూర్యరేఖ)**
తెలంగాణలో దసరా పండుగ అత్యంత వైభవంగా నిర్వహిస్తారు.ఈ పండుగకు ముందు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించుకుంటారు.సంస్కృతి, సాంప్రదాయాలకు పెద్ద పీట వేస్తున్న తెలంగాణలో బతుకమ్మకు ఓప్రత్యేకత ఉంది. కులం,మతం, ప్రాంతం తేడా లేకుండా మహిళలందరూ కలిసికట్టుగా బతుకమ్మ వేడుకలలో పాల్గొంటారు. దీని ప్రాముఖ్యతను గమనంలోకి తీసుకున్ననాటి బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళలందరికీ బతుకమ్మ వేడుకలకు ముందు చౌక దుకాణాల ద్వారా తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి చీరలు పంపిణీ చేసింది.ఐతే చీరలు నాణ్యత లేవని విమర్శలు ఎదుర్కొంది నాటి ప్రభుత్వం. నాసిరకంగా ఉన్న ప్రతి మహిళకు చేరే విధంగా అప్పటి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. 2023లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అధికారం చేపట్టిన తర్వాత వచ్చిన మొదటి బతుకమ్మకు నాడు మిగిలిపోయిన చీరలను గ్రూప్ సభ్యులకు పంపిణీ చేసింది.దీంతో మహిళల్లో అసంతృప్తి వచ్చింది.ఈ విషయాన్ని అంతగా ప్రచారం కాకుండా ప్రభుత్వం జాగ్రత్త పడింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెండో బతుకమ్మ కొద్ది రోజుల్లో జరగనుంది.ఈ సందర్భంగా గత అనుభవాలను గమనంలోకి తీసుకున్న ప్రభుత్వం ఈ సారి బతుకమ్మకు మహిళలకు ఇచ్చే చీరలు నాణ్యతతో కూడిన వాటిని పంపిణీ చేయాలని ఒకొక్క మహిళకు రెండు చీరలు ఇవ్వాలని అది కూడా స్వయం సహాయక సంఘాల సభ్యులకే ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం జరుగుతుంది. స్వయం సహాయక సంఘాల సభ్యులు దాదాపు 60 శాతం మాత్రమే సంఘంలో కొనసాగుతున్నారు.మిగిలిన మహిళలు స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా లేరు.ప్రభుత్వ నిర్ణయం మేరకు పంపిణీ జరిగితే నలభై శాతం మహిళలు బతుకమ్మ చీరలకు నోచుకోకుండపోతారు.దీంతో వారిలో ప్రభుత్వంపై అసంతృప్తి వచ్చే అవకాశం ఉంది.ప్రభుత్వం చీరల పంపిణీపై పునరాలోచించి తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి గతంలో లాగే చౌక దుకాణాల ద్వారా పంపిణీ చేయాలని స్వయం సహాయక సంఘాలలో లేని మహిళలు డిమాండ్ చేస్తున్నారు.

## కేకేఓసి గనిపై అమ్మవారి చండి హెూమం..



**మందమర్రి,సెప్టెంబర్25(సూర్యరేఖ)**దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకొని ఏరియాలోని కేకే ఓసిగనిపై చండి హెూమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.గురువారం గనిపై నిర్వహించిన చండి హెూమంలో సప్తశతిలోని శ్లోకాలను పఠించి,యజ్ఞయాగాగ్నిలో నవాక్షరి మంత్రంతో హెూమ ద్రవ్యాలను అగ్నిలో సమర్పించి చండి హెూమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా జిఎం.ఎన్.రాధాకృష్ణ హాజరై దేవి మాతను దర్శించి పూజించారు.ఈ సందర్భంగా జిఎం.మాట్లాడుతూ... దేవి మాత ఆవాహన చేసి భక్తులకు ఆశీస్సులను ఇస్తుందని అన్నారు.అనంతరం ఆలయ ఆవరణలో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం.విజయ్ ప్రసాద్,కేకే ఓసి ప్రాజెక్ట్ అధికారి ఎం.మల్లయ్య గని మేనేజర్ కె.రామరాజు,బ్రాంచి కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, అసిస్టెంట్ కార్యదర్శి కంది శ్రీనివాస్,జిఎం కమిటీ నాయకులు సివి రమణ, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జి గోపతి సత్యనారాయణ,కేకే ఓసి పిట్ సెక్రటరీ మర్రి కుమారస్వామి,భక్తులు, కార్యకర్తలు,నాయకులు,షిఫ్ట్ ఇన్చార్జిలు సేఫ్టీ కమిటీ, సభ్యులు,మైన్స్ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# మద్దూరు సీహెచ్ సీలో ప్రత్యేకవైద్య సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్..**



**నారాయణపేట,సెప్టెంబర్ 25(సూర్యరేఖ)**
మద్దూరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ వైద్య సేవలతో పాటు ఆర్థోపెడిక్,ఈఎన్టీ,ఆప్తమాలాజీ లాంటి ప్రత్యేక వైద్యసేవలను అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు.గురువారం మద్దూరు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆస్పత్రిలోని గైనిక్,పీ డియాట్రిక్,ల్యాబ్, మేల్ వార్డ్ ఫార్మాసిస్ట్,ఆపరేషన్ థియేటర్,ఇంజెక్షన్ గది జనరల్ వార్డు,డ్రగ్ స్టోర్ గదులను పరిశీలించారు. చిన్న పిల్లల వార్డులో చికిత్స పొందుతున్న పలువురు చిన్నారులు తల్లులతో కలెక్టర్ మాట్లాడి ఆచిన్నారుల ప్రస్తుత ఆరోగ్యపరిస్థితి గురించి అడిగితెలుసుకున్నారు. చిన్నారుల వైద్య సేవల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బందికి ఆమె సూచించారు. మద్దూరు సామాజిక ఆరోగ్య కేంద్రం ఒక మోడల్ కేంద్రంగా ఉండాలని ఆస్పత్రిలో వారానికి రెండు రోజులు ఆర్థోపెడిక్,ఈఎన్టీ వైద్య నిపుణులను పిలిపించి వైద్య సేవలు అందించాలన్నారు. గురువారం ఆస్పత్రిలో అందుబాటులో ఉన్న అర్థో వైద్య నిపుణునితో మాట్లాడి అర్థోకు సంబంధించిన రుగ్మతలతో ఎంత మంది రోగులు వస్తున్నారని వాకబు చేశారు.వచ్చే నెల నుంచి ఆర్థో పెడిక్, ఈఎన్టీ సేవలతో పాటు ఆప్తమాలా జీవైద్యసేవలు అందుబాటులో ఉండేటట్లు చూడాలని సూపరింటెండెంట్ డాక్టర్ మల్లికార్జున్ కు కలెక్టర్ సూచించారు.అలాగే ఆస్పత్రికి మంజూరైన ఎక్స్ రే యూనిట్ ను తొందరగా ప్రారంభించాలని ఆదేశించారు.ఆస్పత్రి రెండో అంతస్తులో వినియోగంలో లేని రెండు విశాలమైన వార్డులలో ఫ్లోరింగ్ పనులను కాడ నిధుల నుంచి పూర్తి చేయించేందుకు ప్రతిపాదించాలని కలెక్టర్ చెప్పారు.అలాగే ఆస్పత్రిలోని వార్డుల్లో నేమ్ బోర్డులను మార్చి,ఏ వార్డులో ఏ విభాగం వైద్యులు ఉంటారని తెలిపేలా బోర్డులు ఏర్పాటు చేయించాలని,ఆస్పత్రిలో లోఓల్టేజి సమస్యను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎంవో పావని ఆస్పత్రి వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

## డివైడర్ పైకి దూసుకెళ్లిన కారు.. తప్పిన పెను ప్రమాదం.



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్25 (సూర్యరేఖ)**రద్దీగా ఉండే మెహిదీపట్నం పీవీఎన్ఆర్ ఎక్స్ప్రెస్ హైవే వద్ద తప్పిన పెను ప్రమాదం.పిల్లర్ నెంబర్ 25 దగ్గర డివైడర్ పైకి హెూండా సిటీ కారు దూసుకెళ్లింది.ఎప్పుడూ వాహనాలతో రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో స్థానికులు పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదానికి కారణం అతివేగమే ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. డ్రైవర్ మద్యం తాగి డ్రైవ్ చేశాడా లేదా అన్న కోణంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సూర్య



# నృత్య సంప్రదాయ వేడుక గజ్జె పూజ మహోత్సవం





**శ్రీరాంపూర్,సెప్టెంబర్ 25(సూర్యరేఖ)** నృత్యకారులు సాంప్రదాయబద్దంగా గజ్జెలు ధరించే ముందు భగవంతుని గురువులు నాట్యానికి అధిపతి ఐన నటరాజ స్వామి ఆశీస్సులు కోరుతూ సంప్రదాయ వేడుక గజ్జె పూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గురువారం మంచిర్యాల జిల్లా నస్పూర్ ప్రాంతంలోని నాగార్జునకాలనీ ప్రాంతంలోని శివాలయంలో శ్రీశార్వాణి కూచిపూడి నృత్యాలయం ఆధ్వర్యంలో నృత్యకారులు తమ పాదాలకు ధరించే గజ్జెలకు ఆచారబద్ధంగా పూజించి, భవిష్యత్తులో నృత్య ప్రదర్శనలు విజయవంతంగా నిర్వహించబడాలని భగవంతుణ్ణి కోరారు. కూచిపూడి నృత్యంలో సంవత్సరం పాటు శిక్షణ తీసుకున్న 22 మంది విద్యర్థినులకు మొదటి సారి గాలికి గజ్జె కట్టి సంప్రదాయ పద్ధతిలో గురువు డాక్టర్ భార్గవి ప్రేమ్ చేతుల మీదుగా ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది.గజ్జె పూజతో పాటు నృత్యాలయ విద్యార్థులు చేసిన సాంప్రదాయ కూచిపూడి నృత్యం ఎంతగానో ఆకట్టుకున్నాయి.అనంతరం శ్రీశార్వాణి నృత్యాలయ ఎండీ ప్రేమ్ చందర్,లు మాట్లాడుతూ. ఈ పూజ నృత్యకారులకు అంకితభావం క్రమశిక్షణ కళాత్మక ఎదుగుదల కోసం ప్రేరణనిస్తుందని తెలిపారు.నృత్యాలయం తరపున చేసిన మూడవ గజ్జె పూజ అని,గతంలో గజ్జె పూజ చేసుకొన్న తమ విద్యార్థులు ఇపుడు అనేక వేదికలపైన అద్భుత ప్రదర్శనలు ఇస్తున్నారని,ఇటీవల జరిగిన జిల్లా స్థాయి కళ ఉత్సవ్ లో తమ విద్యార్థి రక్షిత ప్రథమ బహుమతి సాధించి మంచిర్యాల జిల్లా తరపున త్వరలో రాష్ట్ర స్థాయిలో జరగబోయే పోటీకి ఎంపిక అయిందని తెలిపారు.నృత్యాలయ గురువు అయిన భార్గవి 800 నృత్య ప్రదర్శనలు ఇచ్చి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో బహుమతులు సాధించి లండన్ పార్లమెంట్లో సన్మానం కూడా అందుకున్నారు.అంతరించి పోతున మన సంప్రదాయ ప్రాచీన కళ అయిన కూచిపూడి నృత్యాన్ని ప్రోత్సహించి ఈ ప్రాంతంలోని వారికి కూచిపూడి నృత్యం నేర్పించి వారిచే జాతీయ స్థాయిలో ప్రదర్శనలో ఇప్పించడమే వారి ముఖ్య ఉద్దేశ్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గజ్జె పూజ నిర్వహించిన చిన్నారులతో పాటు నృత్యాలయ సీనియర్ విద్యార్థులు,వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

# రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కారం

**ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు**



**నారాయణపేట,సెప్టెంబర్25 (సూర్యరేఖ)** రాజీమార్గం ద్వారా కేసులు పరిష్క రించినందుకు అధికారులను ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు ప్రశంసించారు.నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కోఆర్డినేషన్ మీటింగ్లో జరగబోయే జాతీయ లోక్ అదాలత్ ను ఉద్దేశింషి జిల్లా ప్రధానన్యాయమూర్తి బోయ శ్రీనివాసులు మాట్లాడుతూ...రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించడానికి లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు.డిసెంబర్13న జరిగే లోక్ అదాలత్ కార్యక్రమం విజయవంతం చేయడానికి అన్ని టీములు సిద్ధంగా ఉండాలని అధికారులకు ఆదేశించారు.లోక్ అదాలకు కక్షిదారులు ఉప యోగించుకునేలా తగుచర్యలు తీసుకోవాలన్నారు. ఇదివరకు జరిగిన సెప్టెంబర్13వ తేదీన జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించి మొత్తం 5581 కేసులు డిస్పోసల్ చేసి నారాయణపేట డిస్టిక్ 12వ ర్యాంకు స్థానంలో ఉన్నామని,జిల్లా ప్రధాన న్యాయమూర్తి పోలీస్ అధికారులను అభినందించారు.ఈ ర్యాంకు రావడానికి కృషి చేసిన పోలీసులు అధికారులు కోర్ట్ కానిస్టేబుల్ లను అభినందించారు.జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు యధావిధిగా కొనసాగించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఏజెండాలోని అంశాలను క్రిమినల్ కాంపౌండ్డబుల్ కేసులు సివిల్ కేసులు,సైబర్ క్రైమ్స్, ఈ.పి. కేసులను,ఎన్ ఐ ఆక్ట్ పెండింగ్ లో ఉన్నాయా చర్చించారు. పెండింగ్లో ఉన్న ప్రతి ఒక్క కేసు ఈ లోక్ ఆడాలత్లో డిస్పోసల్ చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు.ముందుగా గౌరవనీయులైన హైకోర్ట్ జుడ్జే ఆదేశానుసారం ముందుగ జైలులో ఉన్న ఖైదీల కేసులను డిస్పోసల్ చెయ్యాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. జిల్లా డి.ఎస్.పి లింగయ్య మాట్లాడుతూ.. సెప్టెంబర్ 13న జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో పోలీసులందరూ ఏ విధంగా సహకరించి కేసులను పరిష్కరించారో అదేవిధంగా డిసెంబర్ 13న జరగబోయే జాతీయ ఉపయోగించుకొని రాజి మార్గం ద్వారా కేసులని తగుచర్యలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందికి ఆదేశిం చారు.ఈ సమావేశంలో న్యాయ మూర్తులు బోయ నివాసులు,సీనియర్ సివిల్ జడ్జి సెక్రటరీ డిఎల్ ఎస్ ఏ.వింధ్య నాయక్,బి.మనోజ్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి డి.ఎస్.పి లింగయ్య,ఆర్డీవో రామచందర్,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి 2టౌన్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన రామగుండం సీపీ





**బెల్లంపల్లి,సెప్టెంబర్25(సూర్యరేఖ)** వార్షిక తనిఖీలో భాగంగా బెల్లంపల్లి 2టౌన్ పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పరిశీలించారు.2 టౌన్ పరిధిలో జరుగుతున్న నేరాలపై తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు.సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించారు. పిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా పెండింగ్ కేసులు,ఇతర అంశాలను సమీక్షించారు.సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.పోలీస్టేషన్ లోని ఫైళ్లు, రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించి ఎస్సై కిరణ్ కుమార్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ బాస్కర్ బెల్లంపల్లి ఏసీపీ ఏ.రవికుమార్, రూరల్ ఇన్స్పెక్టర్ హనూక్,టూ టౌన్ ఎస్సై చిలుముల కిరణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డికాలనీలో ఫేస్ వన్ ఆధ్వర్యంలో దుర్గామాత అమ్మవారికి 108 రకాల స్వీట్లతో నైవేద్యం..



**రామాయంపేట,సెప్టెంబర్ 25(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలోని రెడ్డి కాలనీలో గురువారం శ్రీదుర్గామాత పేస్ వన్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా భక్తుల తరపున వాసవి మాట్లాడుతూ...గత నాలుగు సంవత్సరాలుగా రెడ్డి కాలనీ వాసుల ఆధ్వర్యంలో దుర్గామాత ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.దుర్గా నవరాత్రుల ఆవశ్యకతను వివరిస్తూ,"దుర్గా అంటే ఆదిశక్తి స్వరూపిని,ఆమె పార్వతి సరస్వతి,లక్ష్మీ దేవతలకు వైశాసను మరిదినిగా తొమ్మిది రోజులపాటు పోరాడి సంహరించింది.అందుకే నేటికీ మనం నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నాం" అని వివరించారు.మొదటి రోజు బాల త్రిపురసుందరి, రెండవ రోజు గాయత్రి దేవి,మూడవ రోజు అన్నపూర్ణ దేవి నాలుగవ రోజు లక్ష్మీదేవి రూపాల్లో అమ్మవారు భక్తులకు దివ్యదర్శనం ఇస్తారని తెలియజేశారు. తొమ్మిది రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి 108 స్వీట్లతో ప్రత్యేక నైవేద్యం సమర్పించారని కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం భక్తులు భజన,కీర్తనలతో అమ్మవారి సేవలో మునిగిపోయారు.ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృప కటాక్షములు పొంది ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కిష్టారెడ్డి,కొత్త శీను మెట్టు యాదగిరి.జితేందర్ రెడ్డి,వాసవి.అధిక సంఖ్యలో మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గోల్డెన్ హైట్స్ కాలనిలో కూరగాయల సంతవద్దు..

**కాలనీ సంక్షేమ సంఘం నాయకులు**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్25(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ గోల్డెన్ హైట్స్ కాలనీలో వారాంతపు కూరగాయల సంత ఏర్పాటు వద్దని ఆ కాలనీ సంక్షేమ సంఘం నాయకులు మహ్మద్ అమీనుద్దీన్,మహ్మద్ అబ్దుల్ వకీల్, ఖలీల్ అష్ఫక్, జుల్ఫీ,లు కోరారు.ఇదే విషయాన్ని రాజేంద్రనగర్ పోలీసులు జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్,లకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.కూరగాయల సంత ఏర్పాటు చేసి వ్యర్థాలు అక్కడే వదిలివేస్తుండటంతో దుర్వాసన వచ్చి అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయన్నారు.డ్రైనేజీ కాలువలో కూరగాయల వ్యర్థాలు పడి డ్రైనేజీ బ్లాక్ అవుతుందన్నారు.ఫలితంగా దోమలు వృద్ధి చెందుతున్నాయని వాపోయారు.ట్రాఫిక్ ఇబ్బందులతో పాటు ఎవరైనా ఆసుపత్రికి వెళ్లాలన్నా వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు.హుడా లే అవుట్ లో కట్టుకున్న తమ ఇండ్లలో ప్రశాంతత లేకుండా చేస్తున్న కూరగాయల సంత వద్దే వద్దని అన్నారు. కూరగాయల దుకాణదారులు కూడా ఇతర ప్రాంతాలలో దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

## భక్తులకు ఇబ్బందులు కలగకుండా దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలి..

**రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**







**రాజేంద్రనగర్,సెప్టెంబర్25(సూర్యరేఖ)**దసరా ఉత్సవాలకు పల్లె చెరువు వద్ద తగిన ఏర్పాట్లు చేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు.దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా మైలార్ దేవ్ పల్లి డివిజన్ బలరామకృష్ణ భక్త భజన మండలి,ఉమ్మడి దేవాలయ కమిటీ సభ్యులతో కలిసి దసరా ఉత్సవాల కొరకు చేయాల్సిన ఏర్పాట్లను తెలుసుకున్నారు. పల్లె చెరువు వద్ద మౌలిక సదుపాయాలు వీధి దీపాలు,దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులు, పారిశుద్ధ్యము,హైవే రోడ్డు దారికి ఇరువైపులా ఒకరోజు ముందు నుంచి టెంపరరీ లైట్లు ఏర్పాటు చేయాలని సూచించారు.చెరువు వద్ద బతుకమ్మలు వేయడానికి నీటికొలను ఏర్పాటు పనులను పరిశీలించారు.దసరా రోజు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు అధ్యక్షులు కృష్ణయాదవ్,కాశమౌని అనిల్ ముదిరాజ్,రావుల భాస్కర్, ప్రతాప్ రెడ్డి,దేవులపల్లి దాసు,గజ్జల సురేష్ ముదిరాజ్,వెంకట్ రెడ్డి, దేవేందర్ గౌడ్,రావుల రాజు,పాండు యాదవ్,తలారి చిన్న, శంకర్ రెడ్డి, ఏఈ నరసింహమూర్తి,రాహుల్, తదితరులు పాల్గొన్నారు.



# రష్మికకు కొత్త సవాల్.. పోరాడాల్సిందే!

### ఆమె ముందుంది పెద్ద సవాల్...యాక్షన్ డైరెక్టర్

జర్మనీలో జన్మించిన వియత్నామీస్ మూలాలున్న యాక్షన్ డైరెక్టర్ ఆండీ లాంగ్ న్గుయెన్ ఆయన కుంగ్ ఫూ వారియర్ (2017) యాక్సిడెంట్ మ్యాన్: హిట్‌మ్యాన్ హాలిడే (2022) వంటి హాలీవుడ్ చిత్రాల నుంచి శివాయ్ (2016), సనక్ (2021) వంటి బాలీవుడ్ చిత్రాల దాకా పనిచేశాడు. ఇటీవల తెలుగు పౌరాణిక సైన్స్ ఫిక్షన్ కల్కి 2898 ఎడి కి పని చేయడం ద్వారా స్టంట్స్ కొరియోగ్రఫీలో అంతర్జాతీయ కెరీర్‌ను అందుకున్న టాప్ యాక్షన్ డైరెక్టర్‌గా నిలిచారు. ఈ నేపథ్యంలో తాజాగా ఓ ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడాడు. "జర్మనీ లో డబ్ చేయబడిన భారతీయ చిత్రాలను చూస్తున్న టీనేజర్‌గా, అమితాబ్ బచ్చన్‌ను డైరెక్ట్ చేస్తానని ఎప్పుడూ ఊహించలేదు. ఆయన వయస్సు గురించి తొలుత నాకు ఆందోళన ఉండేది అయితే షూటింగ్ సమయంలో ఆయన తన వయస్సులో సగం మంది కంటే చురుకుగా కదిలారు" అంటూ ఆయన చెప్పాడు. " దేవుళ్ళు, అమరులు, దిగ్గజాలు, రోబోలు అంతరిక్ష నౌకలతో నా మొదటి పౌరాణిక సైన్స్ ఫిక్షన్ యాక్షన్ చిత్రం అది. సవాలుగాగానూ, అద్భుతంగా కూడా ఉంది, "అని ఆయన గుర్తుచేసుకున్నాడు. నాగ్ అశ్విన్ తో కలిసి పనిచేయడం గురించి మాట్లాడుతూ 'స్టోరీబోర్డులు లేదా రిఫరెన్స్‌లపై ఆధారపడకుండా నాగ్ తన టీమ్‌ని నడిపించే విధానం సూపర్. తక్కువ సూచనలతోనే అందరి దృష్టి తన వైపు మళ్ళించగలిగాడు. అది చాలా ఆకట్టుకుంది." అని చెప్పాడు ఆండీ.

తెలుగు సినిమాలో లాంగ్ తదుపరి అతి పెద్ద ప్రాజెక్ట్ మైసా ఇందులో నేషనల్ క్రష్ రష్మిక మందన్న నటిస్తోంది. అది కూడా తొలిసారిగా ఆమె ఒక యాక్షన్ క్వీన్‌గా మారనుంది. ఈ విషయంపై ఆండీ మాట్లాడుతూ "రష్మికతో అంతకు ముందుగానే పనిచేయాల్సి ఉండింది. ఆమెతో పనిచేయడం పట్ల నేను సంతోషంగా అంతకు మించి ఆసక్తిగా ఉన్నాను. రష్మిక చాలా చురుకైన యువతి.. అయితే నేను డైరెక్ట్ చేయబోయే పాత్ర కోసం తనను తాను మరింత సాన బెట్టుకోవాల్సిన అవసరం ఉంది. చాలా కఠినమైన శారీరక స్టంట్ శిక్షణ పొందవలసి ఉంటుంది, ఇది ఆమెకు పూర్తిగా కొత్త అనుభవం సరికొత్త సవాల్ కూడా "అని అంటున్నాడాయన.


ఆండీకి, ఫైట్ కొరియోగ్రఫీ అంటే శారీరక కదలికలు గురించి మాత్రమే కాదు %–% ఇది కథ చెప్పడం కూడా. 'కథకు ఉపయోగపడే విధంగా పాత్రను మరొక స్థాయికి తీసుకెళ్లే విధంగా యాక్షన్‌ను రూపొందించడాన్ని ఇష్టపడతాను. ఏ నైపుణ్యాలు అర్థవంతంగా ఉంటాయో, వారు ఎందుకు పోరాటంలోకి ప్రవేశిస్తారో వారి లక్ష్యం ఏమిటో తెలుసుకోవడం కోసం స్క్రిప్ట్ , పాత్రలను అధ్యయనం చేయడం చాలా ముఖ్యం" అని వివరించాడు. అతను యాక్షన్ ను కథనం నుంచివిడదీయలేని భాగంగా వర్ణించాడు. 'యాక్షన్ అనేది సంభాషణ కు మరొక రూపం అది ప్రతి ఇతర సన్నివేశంతో సంపూర్ణంగా మిళితం కావాలి. పోరాటం వెనుక ఉన్న భావోద్వేగం కొరియోగ్రఫీ లాగే ముఖ్యమైనది అంటున్న ఆయన 'హైదరాబాద్ భారతదేశంలో తన మొదటి గమ్యస్థానంగా తనపై శాశ్వత ముద్ర వేసిందనీ, ఇక్కడి వంటకాలు మరపురానివని చెప్పాడు, గోల్కొండ కోట యాక్షన్%–%సాహసం కోసం వేచి ఉన్న రెడీమేడ్ మూవీ సెట్ లాగా తనకు అనిపిస్తుంది.' అంటూ వర్ణించాడు.

# అరుదైన గౌరవం దక్కించుకున్న నేచురల్ బ్యూటీ



నేచురల్ బ్యూటీ సాయి పల్లవికి మరో అరుదైన గౌరవం దక్కింది. తమిళనాడు ప్రభుత్వం ప్రతిష్టాత్మక కలైమామణి పురస్కారాలను బుధవారం ప్రకటించింది. తమిళనాడులోని అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటైన ఈ అవార్డును 2021, 2022, 2023 సంవత్సారాలకు కలిపి మొత్తం 90 మందికి ఈ అవార్డులను ప్రకటించింది. ఇందులో 2021వ సంవత్సరానికి గాను సాయి పల్లవితో పాటు దర్శకుడు అండ్ నటుడు ఎస్‌జే సూర్య అవార్డును సొంతం చేసుకున్నారు. 2023వ సంవత్సరానికి గాను మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్.. అలాగే జాతీయ పురస్కారాల విభాగంలో ప్రముఖ నేపథ్య గాయకుడు కె.జె ఏసుదాస్‌కు, ఎంఎస్ సుబ్బలక్ష్మికి ఈ పురస్కారాన్ని ప్రకటించారు. ఇక వీరితో పాటుగా.. దర్శకుడు లింగుసామి, నటుడు విక్రమ్ ప్రభు, మణికందన్ వంటి ప్రముఖులు కూడా ఈ అవార్డుకు ఎంపికయ్యారు. సాహిత్యం, సంగీతం, నాటకం, సినిమా వంటి వివిధ కళా రంగాల్లో కృషి చేసిన వారిని గుర్తించి తమిళనాడు ప్రభుత్వం ఈ పురస్కారాన్ని అందిస్తుంది. త్వరలోనే తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ ఈ అవార్డులను ప్రదానం చేయనున్నారు.

# 'థామ' నుంచి బిగ్ అప్డేట్..



నేషనల్ క్రష్ రష్మిక మందన్నా ప్రజెంట్ భాషతో సంబంధం లేకుండా వరుస సినిమాలు అనౌన్స్ చేస్తుంది. ఈ హీరోయిన్ నటిస్తున్న క్రేజీ ప్రాజెక్టులలో 'థామ' (హిందీ) ఒకటి. మాడాక్ హారర్ కామెడీ యూనివర్స్‌లో నాల్గవ భాగంగా తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో ఆయుష్మాన్ ఖురానా ప్రధాన పాత్రలో నటిస్తున్నాడు. ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వం వహిస్తున్నాడు. దినేష్ విజన్, అమర్ కౌశిక్ నిర్మిస్తున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే వచ్చిన టీజర్.. 'ఒక ప్రేమకథ.. ఇంతకు ముందుకు చూసిన దానికంటే క్రూరంగా, ప్రాణాంతకంగా ఉంటుంది' అంటూ వచ్చి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇక దీపావళికి ఆడియన్స్ ముందుకు వచ్చేందుకు సిద్ధంగా ఉన్న ఈ చిత్రం నుంచి తాజాగా మరో అప్డేట్ వచ్చింది. 'థామ' సినిమా ట్రైలర్ సెప్టెంబర్ 26న రాబోతున్నట్లు బాలీవుడ్ మీడియా నుంచి వార్తలు వైరల్ అవుతున్నాయి. దీంతో.. అఫీషియల్ అనౌన్స్‌మెంట్ కోసం ఈగర్‌గా వెయిటింగ్ అంటున్నారు నెటిజన్లు. కాగా.. 2018లో 'స్త్రీ' గా స్టార్ట్ అయిన ఈ హారర్ కామెడీ యూనివర్స్‌లో 2022లో భేడియా, 2024లో స్త్రీ–2, ఇప్పుడు నాల్గొవ భాగంగా 'థామ'గా రాబోతుండగా.. ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి.




# శ్రద్ధా శ్రీనాథ్ వెబ్ సీరిస్ స్ట్రీమింగ్.. ట్రైలర్ చూశారా?

కాశ్మీర్ బ్యూటీ శ్రద్ధా శ్రీనాథ్ నటించిన వెబ్ సీరిస్ 'ది గేమ్ : యు నెవర్ ప్లే అలోన్' విడుదలకు సిద్ధమైంది. అక్టోబర్ 2న ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్ ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఈ క్రమంలో తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు. దర్శకుడు సెల్వా తెరకెక్కించిన ఈ వెబ్ సీరిస్‌ను అప్లాజ్ ఎంటర్ టైన్ మెంట్స్ తెరకెక్కిస్తుంది. ఇందులో సంతోష్ ప్రతాప్, చాందినీ, శ్యామ హరిణి, హేమా, బాల హాసన్, ధీరజ్ తదితరులు నటించారు. 'ది గేమ్ : యు నెవర్ ప్లే అలోన్' అనే వెబ్ సిరీస్‌ను తమిళ్‌లో నెట్‌ఫ్లిక్స్ విడుదల చేస్తున్న మొదటిది కావడం విశేషం. ఇందులో డిజిటల్ యుగం రియాలిటీలతో పాటు ప్రజల కోరికలు వారి బలం, బలహీనత, నిజం, అబద్ధం వంటి అంశాల్లో ఉండే చిన్న తేడాలను ఈ చిత్రంలో చూపించనున్నారు. ఈ వెబ్ సిరీస్ తెలుగు వర్షన్ కూడా విడుదల కావచ్చని తెలుస్తోంది.



# కృతి శెట్టికే ఎందుకిలా జరుగుతోంది

ఉప్పెన రూపంలో డెబ్యూతోనే సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ చూసిన హీరోయిన్ కృతి శెట్టికి ఆ తర్వాత శ్యామ్ సింగ రాయ్, బంగార్రాజుతో డీసెంట్ హిట్లు దక్కేసరికి అమ్మడికి టాలీవుడ్ లో తిరుగులేదని అందరూ అనుకున్నారు. కానీ తర్వాత మొత్తం రివర్స్ అయ్యింది. ఒకటి రెండు కాదు ఏకంగా అయిదు ఫ్లాపులు ఆమె కెరీర్ మీద తీవ్ర ప్రభావం చూపించాయి. మాచర్ల నియోజకవర్గం, ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి, వారియర్, కస్టడీ, మనమే ఒకదాన్ని మించి మరొకటి ఆయా హీరోల కెరీర్ లోనే బెస్ట్ డిజాస్టర్స్ అయ్యాయి. మలయాళంలో చేసిన ఏఆర్ఎం ఒకటే కొంచెం ఊరట కలిగించింది. ఇదంతా ఇప్పటిదాకా జరిగిన గతం. అదేంటో కానీ కృతి శెట్టికో విచిత్రమైన సమస్య వచ్చింది. ప్రస్తుతం తను తమిళంలో మూడు సినిమాల్లో ఉంది.

# 'ఓజీ' సినిమా రివ్యూ.. పవన్‌కల్యాణ్ గ్యాంగ్‌స్టర్ డ్రామా ఎలా ఉందంటే?




**సినిమా: ఓజీ**
**తారాగణం: పవన్‌కల్యాణ్, మాళవిక అరుళ్ మోహన్, ఇమ్రాన్ హష్మీ, ప్రకాశ్‌రాజ్..**
**దర్శకత్వం: సుజిత్**
**సంగీతం: తమన్**
**నిర్మాత: డీవీవీ దానయ్య**

విడుదలకు ముందే అంతులేనంత క్రేజ్‌ను సంపాదించుకున్న సినిమా పవన్‌కల్యాణ్ 'ఓజీ'. ఈ సినిమా విడుదల కోసం అభిమానులంతా ఆతృతగా ఎదురు చూశారు. ఎట్టకేలకు వారి ఎదురుచూపులకు తెరదించుతూ గురువారం 'ఓజీ' విడుదలైంది. ఒకరోజు ముందుగానే ప్రపంచవ్యాప్తంగా ప్రీమియర్ షోలతో 'ఓజీ' హంగామా మొదలైంది. అంచనా ప్రకారం కేవలం ప్రీమియర్స్‌తోనే ఈ సినిమా వందకోట్ల వసూళ్లను రాబట్టినట్టు తెలుస్తున్నది. మరి గురువారం నుంచి అసలు షోలు మొదలయ్యాయి. మరి అభిమానులకు నచ్చేలా 'ఓజీ' ఉన్నదా? ఈసారి పవన్‌కల్యాణ్ బ్లాక్‌బస్టర్ అందుకున్నారా? ఈ ప్రశ్నలకు సమాధానం తెలుసుకునే ముందు కథేంటో చూద్దాం.

**కథ**

1990ల్లో ముంబైలో జరిగే కథ ఇది. ముంబైలోని ఓ షిప్ యార్డ్‌కు ఓ కంటేనర్ వచ్చి చేరుతుంది. ఆ షిప్ యార్డ్ అధినేత సత్యా దాదా (ప్రకాశ్‌రాజ్). సమాజం గురించి ఆలోచించే మంచి మనిషి. తన షిప్ యార్డ్‌లో వచ్చిన ఆగిన కంటేనర్ నిండా ప్రమాదకరమైన ఆర్డీఎక్స్ ఉన్న విషయాన్ని తెలుసుకున్న సత్యాదాదా అది విద్రోహుల చేతికి చిక్కితే దేశానికే ప్రమాదమని భావించి, దాన్ని ఎవరికీ తెలీకుండా దాచేస్తాడు. ఆ కంటేనర్ ఓమీ (ఇమ్రాన్ హష్మీ) అనే గ్యాంగ్‌స్టర్‌ది. తన కంటేనర్ కోసం ఓమీ వెతుక్కుంటూ ముంబై వస్తాడు. అది సత్యాదాదా పోర్టులో ఉందని తెలిసి, దాదా మనుషులందర్నీ వెంటాడతాడు. పదిమందిని బతికించేందుకు సత్యాదాదా నిర్మించిన ఈ సామ్రాజ్యం ఇప్పుడు గ్యాంగ్‌స్టర్ ఓమీ కారణంగా సర్వనాశనం అయ్యేలా ఉంది. ఇప్పుడు ఈ ప్రమాదం నుంచి ఒక్కడే రక్షించగలడు. అతడే.. 'ఓజీ' అని అందరితో పిలవబడే ఓజెస్ గంభీర(పవన్‌కల్యాణ్). తను ముంబై వదిలి 15ఏండ్లయింది. ఇప్పుడు తిరిగి రావాల్సిన పరిస్థితులు ముంబైలో ఉత్పన్నమయ్యాయి. అసలు ఈ ఓజెస్ గంభీర ఎవరు? తను ముంబై వదిలి ఎందుకు వెళ్లిపోయాడు? మళ్లీ ఎలా తిరిగొచ్చాడు? అసలు ఈ ఓజీ పుట్టుపూర్వోత్తరాలేంటి? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానమే మిగతా కథ.

**విశ్లేషణ**

వెళ్లేంతవరకే ఇది పవన్‌కల్యాణ్ సినిమా. థియేటర్‌లో కూర్చున్నాక ఇది పూర్తిగా దర్శకుడు సుజిత్ సినిమా. ఒక సూపర్‌స్టార్‌కి ఎలాంటి ఎలివేషన్స్ ఉంటే అభిమానులు పండుగ చేసుకుంటారో.. అలాంటి ఎలివేషన్స్‌తో అసలు సిసలైన ఫ్యాన్ మూవీ తీశాడు సుజీత్. తను స్వతహాగా పవన్‌కల్యాణ్ అభిమాని. ఒక అభిమాని తన అభిమాన నటుడ్ని డైరెక్ట్ చేస్తే ఎలా ఉంటుందో 'ఓజీ' చూస్తే తెలుస్తుంది. ఇది నిజానికి రొటీన్ కథే. కానీ ఆ కథను తనదైన శైలిలో, అద్భుతమైన ఎలివేషన్లతో కొత్తగా మార్చేశాడు సుజీత్. ఓ న్యూ సినేరియా తెరపై కనిపించింది. ఈ సినిమా ప్రారంభమైన 24 నిమిషాలు పవన్‌కల్యాణ్ కనిపించరు. కానీ ఉన్నట్టే అనిపిస్తుంది. అది సుజిత్ మ్యాజిక్. పవర్‌స్టార్‌ని ఎప్పుడెప్పుడు చూస్తామా? అనే ఉద్వేగానికి ఫ్యాన్స్‌ని గురిచేశాడు. ఇక పవన్ ఇంట్రడక్షన్‌ని సుజిత్ చూపించిన తీరు, తమన్ ఆర్ఆర్ అభిమానులు పండుగ చేసుకునేలా ఉంది. ఇక ఎంట్రీ అయ్యాక.. ఒక్క క్షణం కూడా సినిమా ఆగలేదు. పరుగులుపెట్టించాడు. ఈ సినిమాలో పవన్ కనిపించే ప్రతి ఫ్రేమూ అభిమానులకు నచ్చుతుంది. తుపాకుల శబ్దాలతో సినిమాను మోతమోగించినా.. కణ్మని ఎపిసోడ్‌తో కాస్త రిలీఫ్ ఇచ్చాడు సుజిత్. కథానాయిక కణ్మని పాత్రలో ప్రియాంక అరుళ్ మోహన్ ఒదిగిపోయింది. తెరపై దీపంలా ఉంది ప్రియాంక. పవన్, ప్రియాంక మధ్య సాగే సన్నివేశాలు హృద్యంగా ఉంటాయి. ఇక సెకండాఫ్‌లో పోలీస్ స్టేషన్ ఎపిసోడ్ సినిమాకే హైలెట్. ఆ సీన్‌కోసం అభిమానులు మళ్లీ మళ్లీ సినిమా చూస్తారు. కాకపోతే సినిమాలో హింస మాత్రం తీవ్రంగా ఉంది. అలాగే కథనం అక్కడక్కడ కాస్త కన్ఫ్యూజ్ చేస్తుంది. మొత్తంగా ఫస్ట్‌హాఫ్ అదిరిపోయింది. సెకండాఫ్ మాత్రం కాస్త గాడి తప్పింది. అయితే.. చివరి 30 నిమిషాలు మళ్లీ ట్రాకెక్కింది.

**నటీనటులు**

పవన్‌కల్యాణ్ నట విశ్వరూపం ఈ సినిమా. దర్శకుడు సుజిత్‌కి పూర్తిగా సెరండర్ అయిపోయి నటించారాయన. దానికి తగ్గట్టు ట్కస్టైల్‌గా, అందంగా కనిపించారు. ముఖ్యంగా పోలీస్ స్టేషన్ సీన్లో అయితే.. ఫుల్ ఎనర్జీతో నటించారు. ఆయన మార్షల్ ఆర్ట్స్ కూడా సినిమాకు బాగా ఉపయోగపడింది. గ్యాంగ్‌స్టర్‌గా, యోధుడిగా, ప్రేమికుడిగా, తండ్రిగా.. ఇలా భిన్న పార్శ్వాలు ఇందులో పవన్‌కల్యాణ్‌లో చూడొచ్చు. ఉన్నంతలో ప్రియాంక కూడా బాగా చేసింది. ప్రకాశ్‌రాజ్ ఎప్పటిలాగే తన పాత్రకు పూర్తి న్యాయం చేశారు. ఇమ్రాన్ హష్మీ విలనిజం అంత గొప్పగా అనిపించదు. పవన్ ముందు తను తేలిపోయాడు. అర్జున్ దాస్ పాత్ర కూడా బావుంది.

**సాంకేతికంగా**

ఈ సినిమాకు నిజమైన హీరోలు సుజిత్, తమన్. నిజంగా వీరిద్దరు చలరేగిపోయారు. తమన్ అద్భుతమైన ఆర్ఆర్ ఈ సినిమాను నెక్ట్స్ లెవల్లో నిలబెట్టింది. అతను అలా ఇవ్వగలిగాడంటే.. దానికి కారణం సుజిత్ ఇచ్చిన అవుట్‌పుట్. అలా ఇద్దరూ పోటీపడి సినిమాను నిలబెట్టారు. కెమెరా వర్క్ అయితే చాలా బావుంది. ఎడిటింగ్ కూడా బావుంది. డైలాగులు కేజీఎఫ్‌ని గుర్తు చేసేలా ఉన్నాయి. మొత్తంగా మాస్ సినిమాలు ఇష్టపడేవాళ్లకు 'ఓజీ' బాగా నచ్చుతుంది. ముఖ్యంగా అభిమానులకైతే విందుభోజనమే.

బలాలు

పవన్‌కల్యాణ్ నటన, తమన్ ఆర్ఆర్, కథనం, సుజిత్ ట్కస్టైలిష్ మేకింగ్..

బలహీనతలు

కథ, సెకండాఫ్, హింస ఎక్కువ అవ్వడం

**రేటింగ్ 3.5/5**

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,